ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## దేశ అంతరిక్ష కలలకు చిరునామాగా తెలంగాణ

**'విక్రమ్-1' విజయవంతంపై రేవంత్ హర్షం**

హైదరాబాద్,జూలై18:భారత్ తొలి ప్రైవేట్ అంతరిక్ష ప్రయోగం 'విక్రమ్-1' విజయవంతంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. 'హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్' అంటూ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారత్ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1' విజయవంతమైన ప్రయోగమన్నారు. శ్రీహరికోట నుంచి విక్రమ్-1 నింగిలోకి దూసుకెళ్లిందని, హైదరాబాద్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ ఘన విజయం సాధించిందని తెలిపారు.

SUNDAY 19TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 123 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 19 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :123 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఆహార కల్తీపై ఇక ఉక్కుపాదం

- ప్రజల ప్రాణాలతో చెలగాటమడితే కఠిన చర్యలు
- ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం
- ప్రపంచ దేశాల్లో అమలవుతున్న విధానాలపై అధ్యయనం
- సేంద్రియ ఉత్పత్తుల పేరుతో విచ్చలవిడిగా అమ్మకాలు
- వాటి స్వచ్ఛతపైనా ఇకనుంచి పరిశీలన
- అసెంబ్లీలో చర్చించి సమగ్ర చట్టం రూపకల్పన
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,జూలై18 ఆహార, ఔషధాల కల్తీని నిరోధించేందుకు కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాల కల్తీ వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు.. పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలకు అమ్ముతున్నారని, అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధరించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు.. ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కల్తీలకు సంబంధించి సమాచార సేకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని

మిగతా 2వ పేజీలో..




# ప్రజాకవికి అపూర్వ గౌరవం ఇచ్చాము

- అందెశ్రీ కుటుంబానికి వాగ్దానాలన్నీ నెరవేర్చాం
- 'అందెశ్రీ స్మృతి వనం' శంకుస్థాపనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,జూలై18 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక సారథి, ప్రజాకవి డాక్టర్ అందెశ్రీకి తమ ప్రభుత్వం అపూర్వ గౌరవం ఇచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో అందెశ్రీ అంతిమ సంస్కారాలు జరిగిన ప్రదేశంలో 'అందెశ్రీ స్మృతి వనం' ఏర్పాటుకు, అలాగే ఆయన విగ్రహ ప్రతిష్ఠాపనకు జయంతి రోజైన శుక్రవారం నాడు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భూమి పూజ చేసి, పునాది రాయి వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ... సాధారణంగా నాయకులు లేదా ప్రభుత్వాలు ఒక కార్యక్రమం చేసి ఆ తర్వాత వదిలేస్తుంటాయని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అలా కాదని, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటుందని చాటిచెప్పారు. అందెశ్రీ దివంగతులైన వేళ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆయన పాడె మోసి ఒక కవికి ఇవ్వాల్సిన అపూర్వమైన నివాళిని అర్పించి, తమకున్న గౌరవాన్ని చాటారని గుర్తు చేశారు. ఒక నిరుపేద దళిత కుటుంబంలో పెరిగి, రాష్ట్రం కోసం తపించిన ప్రజా గాయకుడికి ఈ ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..



# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

- 8మంది దుర్మరణం..15మందికి తీవ్ర గాయాలు

అహ్మదాబాద్,జూలై18 :అహ్మదాబాద్‌లోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. రామోల్-గత్రాడ్ రోడ్డులోని కర్మాగారంలో ప్రమాదం జరిగి 8 మంది మృతిచెందగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల్లో నలుగురిని ఎల్జీ ఆస్పత్రికి తరలించిన సహాయక సిబ్బంది.. మరో ముగ్గురిని అసర్వా సివిల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వస్త్రాల్‌లోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ శిబిరం వెనుకే ఆ ఫ్యాక్టరీ ఉంది. పేలుడు శబ్దం విన్న వెంటనే శిబిరంలోని సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక బృందాలు రాకముందే సహాయక చర్యలు

మిగతా 2వ పేజీలో..

# స్థానిక ఉత్పత్తులను ప్రజలు ఆదరించాలి

- 16 నుండి 26 వరకు 'బోనాలు- చేతివృత్తుల మేళా'
- ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శనలు
- మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,జూలై18: చేతి వృత్తి కళాకారులకు చేయూత నివ్వాలని రాష్ట్ర ప్రభుత్వ బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 'బోనాలు- చేతివృత్తుల మేళా, బిసి చేతివృత్తుల అమ్మకాలు-ప్రదర్శన'ను ఈనెల 16వ తేదీ నుండి 26 వరకు ట్యాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహము ప్రక్కన గల గ్రౌండ్స్ లో నిర్వహిస్తోంది. చేతివృత్తుల కళాకారులచే తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, విక్రయము విజయవంతంగా కొనసాగుతున్నది. ఈ ప్రదర్శనలో కుమ్మరులు వారు తయారు చేసిన మట్టిపాత్రలు, గౌడన్నల 'నీరా' స్టాల్, మేదరివారు తయారు చేసిన వెదురు వస్తువులు,హ్యాండ్ లూమ్స్ పోచంపల్లి-ఇక్కత్, గద్వాల్ - నారాయణపేట్, పూసలవారి సామగ్రి, మహిళా స్వయం సహాయక సంఘాల స్వగృహ ఫుడ్స్, ఇతర బిసి వర్గాలచే తయారు చేయబడిన వస్తువులు, తెలంగాణ వంటకాలు, మత్స్య కారుల తయారు చేయబడే చేప

మిగతా 2వ పేజీలో..

# పర్యావరణవేత్త వాంగ్‌చుక్ ఆస్పత్రికి తరలింపు

- హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం
- సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స



న్యూఢిల్లీ,జూలై18 ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 21 రోజులుగా నిరాహారదీక్ష చేస్తోన్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను శపోలీసులు బలవంతంగా శనివారం ఆసుపత్రికి తరలించారు. ఆయనకు తగిన

మిగతా 2వ పేజీలో..

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది



- జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏవీ
- కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా
- ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయి
- తెలంగాణలో లూటీ జరుగుతోంది
- మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది
- చాయ్ పే చర్చాను మరచిన రాహుల్
- బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఘాటు విమర్శలు

2వ పేజీలో..

# భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం




- స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం
- తొలుత ఇంధన ప్రక్రియలో సాంకేతిక లోపం
- అరగంటలోపే సరిదిద్ది , పూర్తి చేసిన షార్
- ప్రైవేట్ రంగంలో తొలి రాకెట్ కావడంతో సర్వత్రా హర్షం
- ప్రయోగాన్ని వీక్షించిన లోకేశ్, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు

శ్రీహరికోట,జులై18 భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి చేపట్టిన ప్రయోగం విజయవంతం అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' 'విక్రమ్-1' రాకెట్ రూపొందించింది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లు అయ్యింది. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన పక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత తిరిగి రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి

మిగతా 2వ పేజీలో..

## ఆహార కల్తీపై ఇక ఉక్కుపాదం

సూచించారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ క్రమంలో తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర్' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా
కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సమీక్షలో డిజిపి ఆనంద్, సిఎస్ సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవికి అపూర్వ గౌరవం ఇచ్చాము

సముచిత మర్యాదను అందించిందన్నారు. ఆనాడు అందెశ్రీ అంత్యక్రియల సమయంలో ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఏ ఐదు వాగ్దానాలనైతే ఇచ్చిందో, వాటిని మరచిపోకుండా, నేడు స్మృతివనానికి భూమి పూజ చేసే సమయానికే వాటన్నింటినీ నెరవేర్చిన ప్రజా ప్రభుత్వంగా నిలిచామన్నారు. అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన కుమారుడు దత్తుకు బి.జె.ఆర్. డిగ్రీ కళాశాలలో ఉపన్యాసకుడిగా (లెక్చరర్) ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించామని తెలిపారు. అలాగే అందెశ్రీ రచించిన ప్రసిద్ధ కవితా సంకలనం 'నిప్పుల వాగు' 20 వేల కాపీలను ప్రభుత్వ పరంగా ముద్రించి పంపిణీ చేసేందుకు విద్యాశాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, ఆ పనులను పురోగతిలో పెట్టామన్నారు. ఆయన అంతిమ సంస్కారాలు జరిగిన ప్రదేశాన్ని స్మృతి వనంగా మారుస్తామని చెప్పిన విధంగానే నేడు ముఖ్యమంత్రి తో కలిసి భూమి పూజ నిర్వహించడంతో పాటు, అందెశ్రీకి పద్మశ్రీ అవార్డు ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా సిఫార్సు కూడా చేయడం జరిగిందని వివరించారు. నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రతి ఒక్కరినీ కదిలించిన అందెశ్రీ కలం నుంచి జాలువారిన 'జయ జయహే తెలంగాణ' పాటను అధికారిక రాష్ట్ర గీతంగా ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఏ కార్యక్రమం జరిగినా ఈ పాటను వినేలా మరియు వినిపించేలా ప్రభుత్వం నిర్ణయించి అమలు చేస్తున్నదని వివరించారు. 'మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు అనే పాట ద్వారా మానవత్వం గురించి, సమాజం పట్ల మనిషి, నాయకులు ఏ రకంగా నడుచుకోవాలో యావత్ ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు అందెశ్రీ. ఆయన జీవితాన్ని, ఆలోచనలను, సాహిత్య సంపదను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు.

## భాజపా నేతల్లో ఎలాంటి విభేదాలు లేవు

హైదరాబాద్,జూలై18 తెలంగాణ భాజపా నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని, అందరం కలసి అధికారం కోసం కృషి చేస్తున్నామని బిజెపి ఎంపి లక్ష్మణ్ అన్నారు. బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య ఉన్న విభేదాలపై ఆయన స్పందించారు. కీలక నేతల మధ్య విభేదాలపై అధిష్ఠానం దృష్టి సారించింది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ తో ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ భేటీ అయ్యారు. ఎంపీ లక్ష్మణ్ నివాసంలో ఇరువురు నేతలతో గంట పాటు సమావేశం జరిగింది. పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని అభయ్ పాటిల్ వారికి సూచించారు. కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించిన అంశాల్లో ఇద్దరూ కలిసి పని చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే.. అంతర్గతంగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు. అనంతరం ఇరువురు నేతలతో కలిసి ఎంపీ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో భాజపాను అధికారంలోకి తీసుకురావడంపై చర్చించినట్లు తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్‌పై కోపం ఉందని, అలాగే బీఆర్ఎస్‌పై నమ్మకం లేదని తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లు పెరుగుతాయని, జమిలి ఎన్నికలు జరుగుతాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. భాజపాను అధికారంలోకి తెచ్చేందుకు తామంతా కలిసి పనిచేస్తామని వివరించారు. తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చారు. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. నేడు ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు. ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు. విభేదాలు పక్కనపెట్టి.. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. భేటీ అనంతరం మీడియా ముందుకు బీజేపీ నేతలు.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందంటూ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై మోదీ ప్రత్యేక చొరవ చూపారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## స్థానిక ఉత్పత్తులను ప్రజలు ఆదరించాలి

వంటకాలు, ఇతర భోజన స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రదర్శనలో లభించే వస్తువులు వినియోగదారులకు, సందర్శకులకు సరసమైన ధరలలో లభ్యమవుతున్నాయి. ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 10:00 గంటల వరకు కొనసాగుతున్నది. ప్రభుత్వం సందర్శకులకు ప్రవేశము ఉచితంగా కల్పిస్తున్నది. ప్రదర్శనలో వివిధ రంగాలకు చెందిన 60 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి వస్తున్న విశేష ఆదరణతో స్టాల్స్ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చేనేత, హస్తకళలు, మట్టి కళలు, చెక్క బొమ్మలు వంటి సంప్రదాయ కళలను ప్రోత్సహించడ మే ఈ మేళా ప్రధాన లక్ష్యమని, గ్రామీణ కళాకారుల ప్రతిభకు మార్కెట్ కల్పిస్తూ వారి జీవనోపాధిని బలోపేతం చేయడంలో ఇటువంటి మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 'వోకల్ ఫర్ లోకల్' భావనకు అనుగుణంగా స్థానిక ఉత్పత్తులను ప్రజలు ఆదరించాలని, సాంప్రదాయ కళలను నేటి తరానికి పరిచయం చేసి, భావితరాలకు అందించడం మన అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కళాకారుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్ అవకాశాల విస్తరణకు కట్టుబడి ఉందన్నారు. మేళాలో పాల్గొన్న ప్రతి కళాకారుడికి అభినందనలు తెలియజేస్తూ, ప్రజలు పెద్ద ఎత్తున సందర్శించి హస్తకళ ఉత్పత్తులను కొనుగోలు చేసి కళాకారులను ప్రోత్సహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మన కళలు, మన చేతివృత్తులు? మన సంపద అనే భావనతో ప్రతి ఒక్కరూ ఈ మేళాను విజయవంతం చేయాలన్నారు. బోనాల పండుగకు అవసరమైన బోనం కుండలతో పాటు సంప్రదాయ ఆచారాలకు ఉపయోగించే వివిధ రకాల వస్తువులను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానంలో అంతర్భాగమైన అనేక కులవృత్తులు కనుమరుగు అవ్వకుండా మరింతగా ప్రోత్సహించెందుకు ప్రభుత్వం ప్రదర్శనను ఏర్పాటు చేసింది.

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

ప్రారంభించారు. బాధితులను ఆస్పత్రులకు తరలించడంతో పాటు శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించారు. అనంతరం ఘటనాస్థలికి ఐదు అగ్నిమాపక వాహనాలతో ్ర÷ర్ సిబ్బంది చేరుకున్నారు. తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపు చేశారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు బాణసంచా కర్మాగారానికి ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారించారు. ఈ పేలుడుతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లిందని వారు వెల్లడించారు. కాగా, పేలుడు ఘటనతో తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో స్థానికంగా భయాందోళనలు రేకెత్తినట్లు పేర్కొన్నారు. పేలుడు ధాటికి శబ్దం దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించిందని వారు వెల్లడించారు. బాణసంచా కర్మాగారంలో పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ప్రమాదంలో మృతిచెందిన వారికి రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## పర్యావరణవేత్త వాంగ్‌చుక్ ఆస్పత్రికి తరలింపు

వైద్యసహాయం అందించాలంటూ దిల్లీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నిరసన ప్రాంతం నుంచి పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆయన్ను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. కోర్టు ఆదేశాల ప్రకారం వాంగ్‌చుక్‌ను తరలిస్తోన్న సమయంలో నిరసనకారులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. జంతర్‌మంతర్ వద్ద నిరసనకారులు శాంతియుతంగా వ్యవహరించా లని, వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని కోరుతున్నామని దిల్లీ పోలీసులు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తన అనుమతి లేకుండా తన భర్తకు ఎలాంటి చికిత్సా అందించొద్దని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె ఆంగ్మో డిమాండ్ చేశారు. ఆయన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఉన్నారు. నా అనుమతిలేకుండా చికిత్స ప్రారంభించవద్దు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతిఒక్కరిని బాధ్యుల్ని చేస్తాను. ఆయన నిన్న బాగానే కనిపించారు. ఆసుపత్రికి తీసుకురావాల్సిన అవసరం లేదు. మా వైద్యుడి అనుమతి లేకుండా ఏ చికిత్సా అందించడానికి వీలు లేదు. అది మా హక్కు అని మీడియాతో మాట్లాడారు.

## లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

హైదరాబాద్,జూలై18 ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోక్‌నగర్‌లో చాయ్‌పే చర్చా పెట్టింది అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి? విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని ఆరోపించారు. కొలువుల కుంభమేళా అని చెప్పి.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మండిడ్డారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే ఉరికించి కొడుతున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. డిసెంబర్ 9 నుంచి ఉద్యోగ పర్వం కాదు.. ఉన్మాదపర్వం చూపిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల పట్ల దౌర్జన్య కాండ కొనసాగుతోందని తెలిపారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల ఆక్రోశం కనబడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగ అభ్యర్థుల శోకాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో దాడులు, ఓయూలో నిర్బంధాలు కనిపించడం లేదా అని అడిగారు. ఢిల్లీలో రాజ్యాంగం చేత పట్టుకుని రాహుల్ గాంధీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే పట్టించుకునే వారే లేరని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు వదిలిపెట్టనని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. నవంబర్ 22న అవినీతి సొమ్ముతో జాబ్ క్యాలెండర్‌పై యాడ్‌లు వేశారని గుర్తుచేశారు. కానీ ఇవాళ జాబులు లేవు.. జవాబులు లేవని విమర్శించారు. ఉద్యోగాలు లేవు.. క్యాలెండర్ మారినా.. జాబ్ క్యాలెండర్‌కు దిక్కు లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితాలుగా మారిందని విమర్శించారు. చరిత్రను మరిచిపోతే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. చరిత్రలు, ఇతిహాసాలు, పురాణాలు చదవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణ ఉద్యమాల్లో చావగొట్టిన వాళ్లే మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. కాంగ్రెస్ అలవిగాని హామీలు నమ్మి తెలంగాణ యువత మోసపోయింద్రు అని తెలిపారు. 1952, 1969లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత గుండెల్లో గుణపాలు నింపిందని గుర్తుచేశారు.

వేలమంది యువత ప్రాణాలు తీసుకున్నా కాంగ్రెస్‌కు రక్తదాహం తీరడం లేదని అన్నారు. మన రక్తం పొలాల మీద చల్లాలని చిల్లరమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతు, యూత్, మహిళ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఓటు కోసం కోటి మోసాలు చేస్తున్న కాంగ్రెస్ తీరు దేశానికి తెలియాలన్నారు. రేపటి తెలంగాణ నిర్మాతలు మీరు.. భవిష్యత్ నిర్ణేతలు మీరే అని యువతను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలాంటి యువతను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. మీకు జరిగిన మోసం, వంచనను గుర్తుచేసుకుని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సరిగ్గా 38 నెలల కింద ఇదే సరూర్ నగర్ స్టేడియం సాక్షిగా తెలంగాణ యువత దగా పడిందని తెలిపారు. నిరుద్యోగులను వంచించిన దగాకోరులు కాంగ్రెస్ నాయకులు అని పేర్కొన్నారు. హైకమాండ్ తరలివచ్చి మాయామశ్చీంద్ర కార్యక్రమం ఇక్కడ చేశారని ఎద్దేవా చేశారు. యూత్ డిక్లరేషన్ పేరిట దుర్మార్గమైన వాగ్దానాల వరద పారించారని మండిపడ్డారు. పాత కేటుగాళ్లు.. కొత్త డూప్లికేట్లు వచ్చి యువతపై లేని ప్రేమను కనబరిచారని తెలిపారు. యూత్‌కు ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చారా అని నిలదీశారు. ప్రైవేటు కంపెనీల్లో 75 శాతం రిజర్వేషన్ వచ్చిందా అని అడిగారు. కాలేజీ విద్యార్థినులకు స్కూటీలు వచ్చాయా? యువతకు రూ.10లక్షల రుణాలు వచ్చాయా? ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వచ్చాయా? అని ప్రశ్నించారు. నాలుగు ట్రిపుల్‌ఐటీలు, మూడు యూనివర్సిటీలు వచ్చాయా? నెలకు రూ.4వేల భృతి వచ్చిందా? పదో తరగతిలో రూ.10వేలు, ఇంటర్ పాసైతే రూ.15వేలు వచ్చాయా? డిగ్రీ ఉత్తీర్ణులతై లక్ష వచ్చాయా? పీహెచ్‌డీ పాసైతే రూ.5లక్షలు వచ్చాయా? అని ప్రశ్నించారు. ఇంత మోసానికి పాల్పడిన వారిని ఏమనాలో ఆలోచించాలని సూచించారు. దగుల్బాజీలా.. దోకేబాజ్‌లు అనాలో మీరే ఆలోచించాలన్నారు. జిత్తులమారి ముసలి నక్క కాంగ్రెస్ యువజనాన్ని తెలివిగా చిత్తు చేసిందని కేటీఆర్ విమర్శించారు. 60 ఏళ్లు నెత్తురు మరిగిన కాంగ్రెస్ యువతను ఎలా మోసం చేసిందో గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మోసపు వలలో పడిపోయి గోసపడుతున్నారని తెలిపారు. 31 నెలలు గడిచాయి.. నిరుద్యోగులకు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. మాటతప్పి వంచించి, నమ్మించి నట్టేట ముంచి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. యువతరంతో పెట్టుకుంటే కొన్ని తరాలు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం

తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు. స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన్' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్-1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది. ఇక.. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తులో రూపొందిన విక్రమ్-1 పూర్తిగా కార్బన్




కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2022లో విక్రమ్-ఎస్ ద్వారా తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టింది. ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్-1' ప్రయోగాన్ని వీక్షించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 1.60 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని నిరూపిస్తే గాజులు వేసుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద కూర్చుంటా

- కాంగ్రెస్ జిల్లా నాయకుడు పచ్చునూరి కరుణాకర్.



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/జూలై18/అక్షరం న్యూస్:-

మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 1.60 లక్షల ఉద్యోగాలు కల్పించామని చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పచ్చునూరి కరుణాకర్ సవాల్ విసిరారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1.60 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆధారాలతో నిరూపిస్తే తాను అదే అంబేద్కర్ చౌరస్తా వద్ద గాజులు వేసుకొని కూర్చుంటానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 30 నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో ఇప్పటికే 80 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విశ్వవిద్యాలయాల విద్యార్థులు ఉద్యోగాల కోసం ఆందోళనలు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ నియామకాల ప్రక్రియకు వేగం పెంచిందని పేర్కొన్నారు.ప్రజలు బీఆర్ఎస్ నాయకుల మాటలను ఇక నమ్మే పరిస్థితిలో లేరని వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని అన్నారు.

## సిటిజన్ న్యూస్ సౌజన్యంతో పాటల పోటీలు

- పాటలు పాడిన విద్యార్థిని, విద్యార్థులు
- అభినందించిన ప్రిన్సిపాల్ రఘునందన్



వనపర్తి టౌన్ అక్షరం ప్రతినిధి: వనపర్తి సిటిజన్ న్యూస్ అధినేత డి. రవిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ నేతృత్వంలో విద్యార్థిని విద్యార్థులకు స్వరాంజలి కార్యక్రమంలో ని నివరాలలో ని మధురమైన పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయుటకు ఈ పాటల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్ డి రవిప్రసాద్ అన్నారు. అంతేకాకుండా ప్రస్తుత పరిస్థితులలో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా చదువుతోపాటు కలలపై దృష్టి సారించాలని అప్పుడే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆశాభావం వ్యక్తపరిచారు. మొదటి విడతలో సీనియర్ విభాగం నుండి జిల్లాలోని ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు ఈ అవకాశం కల్పించబడిందనీ రెండో విడతలో జూనియర్ విభాగం నుండి 8,9,10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈ పాటల పోటీలు ఉంటాయని ఆయన అన్నారు. సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా డి రవిప్రసాద్ కోరారు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పాటలు పాడారు. ధైర్యంగా ముందుకు వచ్చి పాటలు పాడిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ అభినందించిచారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతగా ఏదుల ఎంఈఓ డి ప్రభాకర్, ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, వైస్ ప్రి న్సిపాల్ ఉమా, లెక్చరర్ రంజిత్, ప్రజానాట్యమండలి సభ్యులు నందిమల్ల రాములు, గాయకులు సాంబయ్య, గంధం రవి పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మానవత్వం చాటుకున్న యువత (యూత్ )

- అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -18(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జిల్లల(కాటు) వెంకటేష్ కిడ్నీ వ్యాధి తో బాధపడతూ ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో వైద్య సహాయం కోసం పోతుగల్ మైసమ్మ యూత్ తరుపున రు 20000 వేలు ముచ్చర్ల బ్రదర్స్( నరేష్,సురేష్,మహేష్) లు రు.10000 వేల రూపాయలు మొత్తం రు.30000 వేల రూపాయలను పోతుగల్ ఉపసర్పంచ్ కొల కృష్ణ ఆధ్వర్యంలో వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి వారి ఉదారతను చాటుకున్నారు.బాధిత కుటుంబానికి అండగా నిలిచిన యూత్. ను యువత ను పలువురు అభినందించారు

# తాగి వచ్చి భర్త వేధింపులు..

- భరించలేక వై ఫర్ పైపుతో భార్య దాడి క్రికెట్ బ్యాట్ తో కొడుకు దాడి
- చికిత్స పొందుతు భర్త మృతి





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -18(అక్షరం న్యూస్ )

భర్త పీకలదాకా తాగి రావటం.. మత్తులో భార్యను చితకబాదటం.. దీంతో కాపురంలో చిచ్చుపుట్టటం.. ఇలాంటివి లోకం మీద చాలా జరుగుతున్నాయి. అయితే.. కొన్ని సార్లు భర్త వేధింపులు భరించలేక అతన్ని వదిలేసి వెళ్లిపోవటమో.. లేదా నా బతుకింతే అన్న మనస్తాపంతో కఠిన నిర్ణయం తీసుకోవటమో జరుగుతుంది. కానీ.. మరికొన్నిసార్లు మాత్రం ఆమెలోని వేదన మొత్తం రగిలి ఉద్రేకంగా మారి తిరగబడి అతనికి, అతని వేధింపులకు ఫుల్‌స్టాప్ పెడుతున్న సంఘటనలు కూడా వెలుగుచూస్తున్నాయి. అయితే.. అలాంటి ఘటనే ముస్తాబాద్ మండల కేంద్రం లో చోటు చేసుకుందిముస్తాబాద్ మండల కేంద్రం లోని కెసిఆర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ నందు నివసిస్తున్న మహమ్మద్ షాదుల్ అనునతడు నిత్యం రోజు మద్యం బాగా సేవించి ఇంటికి వచ్చి తన భార్య, కొడుకును వేధించసాగాడు ఆ వేధింపులు తట్టుకోలేక ఎలాగైనా భర్త ను చంపాలని, నిర్ణయించుకున్నారు గురువారం మధ్యాహ్నం సాధుల్ తాగి ఇంటికి రాగ, మొదటగా అనుకున్నవిధంగా , అతని కొడుకు అఫ్రఫిన్ క్రికెట్ బ్యాట్ తో భార్య హాఫీజా వైపర్ ఐరన్ పైప్ తో షాదుల్ మెడ పైన, వీపులో బలంగా కొట్టడంతో ,తీవ్రంగా గాయపడిన షాదుల్ హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి శుక్రవారం మృతి చెందాడు , ముస్తాబాద్ గ్రామ పంచాయతి కార్యదర్శి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ జ్యోతి ఒక ప్రకటన లో తెలిపారు.దర్యాప్తులో భాగంగా సిరిసిల్ల రురల్ సి ఐ , ముస్తాబాద్ ఎస్ ఐ సంయుక్తంగా నేర స్థలాన్ని సందర్శించారు .

## సరూర్ నగర్ యువ సంగ్రామ సభ కు ముస్తాబాద్ నుంచి తరలిన యువత






రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -18(అక్షరం న్యూస్ )

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తూ, బీఆర్ఎస్ పార్టీ సరూర్ నగర్ స్టేడియంలో చేపట్టిన 'యువ సంగ్రామ సభ'కు ముస్తాబాద్ మండలము నుండి అధిక సంఖ్య లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో సరూర్‌నగర్ స్టేడియంలోనే సమావేశం పెట్టించి యువతకు భరోసా ఇస్తూ అధికారంలోకి రాగానే ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటించారు. కాగా ఇప్పటి వరకు యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ యువ సంగ్రామ సభ ఏర్పాటు చేయడం తో తరలి వెళ్ళినట్లు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ పేరుతో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు

: సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు తమ హక్కుల సాధన కోసం యువత పెద్ద సంఖ్యలో యువ సంగ్రామ సదస్సుకు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, యూత్ సీనియర్ నాయకుడు రాచమడుగు సంతోష్ రావు, యూత్ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, విద్యార్థి వింగ్ మండల అధ్యక్షుడు యండి. నవాజ్, నరేష్, పల్లె ఆనంద్, శ్రీనివాస్, వంగురి దిలీప్, వెంకటేష్, రాజు, మనీష్, తదితరులు తరలివెళ్లారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులతో నిరుపేదలకు భరోసా

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల రాజు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -18(అక్షరం న్యూస్ )

నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులు ఎంతో భరోసాను కల్పిస్తున్నాయని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు అన్నారు.శనివారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యెల్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణుల తో కలసి 71చెక్కులు, రు. 32లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారుల కు అందచేసారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటనిస్తుంది. అన్నారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తుంది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకునే పేద వారికి సైతం తిరిగి డబ్బులు అందించి వారికి చేయూతనివ్వలనే ఉద్దేశం తో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తుందని అన్నారులబ్ధిదారులు నాయకుల కు కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి పూసాల తిరుపతికి ఘన సన్మానం




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ కార్యదర్శిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన పూసాల తిరుపతిని హైదరాబాద్‌లోని రాష్ట్ర ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ముఖ్య ఉపాధ్యక్షుడు బి. విజయ్ కుమార్ యాదవ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ కార్యదర్శి ఎం. సుంకన్న, మేడ్చల్--మల్కాజిగిరి ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జి. రవికుమార్, మజ్దూర్ యూనియన్ నాయకులు ఎం. రామ్ నారాయణ, సి.హెచ్. కుమారస్వామి తదితరులు పాల్గొని తిరుపతికి అభినందనలు తెలిపారు.

## ఆగస్టు 3లోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆగస్టు 3వ తేదీలోపు పూర్తిచేసేలా వేగంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నియోజకవర్గ ఇంచార్జీలకు సూచించారు. శనివారం ఎమ్మెల్యే శిబిర కార్యాలయం నుంచి ఇంచార్జీలతో వీడియో సమావేశం నిర్వహించిన ఆయన, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుసుకుని వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఓటరుకు చేరువ కావాలని, ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు కోసం సమ్మెకు సిద్ధం కావాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు కోసం అన్ని విభాగాల కార్మికులు ఐక్యంగా సమ్మెకు సిద్ధం కావాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆర్‌జీ--1 ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలోనూ వేతనాల పెంపు జరగలేదని, 2013 నుంచి అమలు కావాల్సిన ఉన్నత స్థాయి కమిటీ వేతనాలను సైతం యాజమాన్యం అమలు చేయలేదన్నారు. గత సమ్మె సందర్భంగా కుదిరిన ఒప్పందాలను కూడా అమలు చేయకుండా విస్మరించిందని ఆరోపించారు. సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వెంటనే ఉన్నత స్థాయి కమిటీ వేతనాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎర్రల సారయ్య, నీలం మదనమ్మ, అంజయ్య, ప్రమీల, స్వప్న, మహేష్, రాజేశ్వరి, తిరుమల, శంకర్, లత తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో కామ్రేడ్ నాగన్నకు సంతాప సభ



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: గోదావరిఖని తిలక్‌నగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కామ్రేడ్ నాగన్నకు శనివారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితుడైన నాగన్న కళారంగాన్ని ప్రజా చైతన్యానికి వేదికగా మలిచి రైతులు, కార్మికులు, కూలీలను ఐక్యం చేయడంలో విశేష కృషి చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ తన ఆటపాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని కొనియాడారు. నాగన్న మరణం విప్లవోద్యమానికి, కళారంగానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కోశాధికారి జి. రామన్న నాగన్నకు విప్లవ జోహార్లు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఎం. రామస్వామి, సీహెచ్. ఐలయ్య, ఎండీ. కాసిం, రాయపోషం, సీహెచ్. ప్రశాంత్, నరసయ్య, ముత్తన్న, రమేష్, బి. రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం





- **మేయర్ మహంకాళి స్వామి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం శాసనసభ్యుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు స్థానిక 1వ డివిజన్‌లో మేయర్ మహంకాళి స్వామి పర్యటించారు. కార్పొరేటర్ మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో కార్పొరేటర్ సాంబమూర్తి, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర సమస్యలను ప్రజలు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించిన మేయర్ సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ ప్రాధాన్యమని, డివిజన్ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా పూర్తి చేస్తామని మేయర్ తెలిపారు. స్థానికులు తమ సమస్యలను నేరుగా తెలియజేసే అవకాశం కల్పించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును మెరుగుపర్చడంతో

# పాటు శిక్షల శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి





- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోర్టు డ్యూటీ,కోర్టు లైజనింగ్ పోలీసు అధికారులతో శనివారం సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు విధుల నిర్వహణ, కేసుల పురోగతి,శిక్షల శాతం పెంపు, సాంకేతిక సమస్యలు, సాక్షుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,కోర్టు విధులకు సంబంధించిన ప్రతి పనిని నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే పరిపాలనా లేదా సాంకేతిక సమస్యలను దాచిపెట్టకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రతి అధికారి తన పనితీరును మరింత మెరుగుపర్చుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. సమన్లు,బెయిలు మంజూరు కాని అరెస్టు వారెంట్లు (ఎన్‌బీడబ్ల్యూలు), ఇతర వారెంట్ల అమలు,కోర్టుకు సంబంధించిన అన్ని ప్రక్రియలను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సాక్షులను కోర్టుకు సకాలంలో హాజరుపరిచే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సాక్షులకు కోర్టు ప్రక్రియపై ముందస్తు అవగాహన కల్పించి, వారు ధైర్యంగా, స్పష్టంగా వాంగ్మూలం ఇచ్చేలా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. విచారణ సమయంలో అనవసర గందరగోళానికి గురికాకుండా వారికి ధైర్యం చెప్పి,న్యాయ ప్రక్రియపై సరైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కేసులో శిక్షలు పడేలా దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సమయపాలన, నాణ్యమైన దర్యాప్తు, సమర్థవంతమైన కోర్టు నిర్వహణ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని సీపీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులను ప్రతి నెల గుర్తించి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. విధి నిర్వహణలో విశేష కృషి చేసి అనంతరం బదిలీపై వెళ్లిన అధికారుల దర్యాప్తు చేసిన కేసుల్లో తర్వాత శిక్షలు విధించబడినా, సంబంధిత అధికారుల సిఫారసు మేరకు వారికి కూడా గుర్తింపు,ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శిక్షల శాతాన్ని పెంచడం, ప్రతి కేసును సకాలంలో పూర్తి చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు సమర్థవంతమైన న్యాయ సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బందిని పోలీస్ కమిషనర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు,ఎస్ఐ వినీత,కోర్టు డ్యూటీ సిబ్బంది,కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో గోరింటాకు వేడుకలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శనివారం గోరింటాకు వేడుకలను విద్యార్థుల ఉత్సాహ నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకుంటూ ఆషాఢ మాసం ప్రత్యేకతను చాటిచెప్పారు. జానపద గీతాలు, ఆటపాటలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను యువతకు పరిచయం చేయడంతో పాటు వాటి పట్ల అవగాహన, అభిమానం పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా విద్యార్థులు తెలుసుకోవడం అవసరమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## రామగుండంలో మైనింగ్ పాలిటెక్నిక్ ఏర్పాటు చేయాలి ఎంపీకి డీవైఎఫ్ఐ వినతి




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మైనింగ్ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు శనివారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ మాట్లాడుతూ, బొగ్గు గనులు, పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో మైనింగ్ పాలిటెక్నిక్ ఏర్పాటు చేస్తే స్థానిక విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పలువురు విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదవలేక ప్రత్యామ్నాయ కోర్సులు ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించి కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు.వినతిపై స్పందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండంలో మైనింగ్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మొగిలిచర్ల సురేష్, వీర సూర్య పాల్గొన్నారు.

## గీత కార్మికులకు పెన్షన్లు -- దరఖాస్తులు త్వరగా పూర్తి చేసుకోవాలి

- **మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**



రామగిరి, పెద్దపల్లి జిల్లా జూలై 18 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో గీత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందని రామగిరి మండల మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన గీత కార్మికులు సొసైటీలో సభ్యులై ఉండి, 50 సంవత్సరాలు పైబడిన ప్రతి అర్హుడైన కార్మికుడు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.దరఖాస్తు ఫారాలను మీ సేవా కేంద్రాలు లేదా జిరాక్స్ సెంటర్లలో పొందవచ్చని తెలిపారు. అనంతరం ఫారంతో పాటు ఆధార్ కార్డు, గీత కార్మికుల ఐడీ కార్డు జతచేసి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలి. ఆ తర్వాత సంబంధిత ఎక్సైజ్ సీఐని సంప్రదించి ఐడీ కార్డు ధృవీకరణ ఆధారంగా సంతకం చేయించుకోవాలని సూచించారు.పూర్తి చేసిన దరఖాస్తులను ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించి రిసీవ్డ్ కాపీ తప్పనిసరిగా తీసుకోవాలని, అదనంగా ఒక జిరాక్స్ కాపీ తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి తదుపరి సమాచారం అందుతుందని పేర్కొన్నారు.గీత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అతి త్వరగా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా సర్వాయి పాపన్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరెల్లి కొమురయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా హరిత సందేశం

- **విద్యార్థులతో కలిసి మొక్క నాటి జన్మదిన వేడుకలు నిర్వహించిన బీఆర్ఎస్వీ నాయకులు**



సూర్యాపేట /నేరేడుచర్ల, జూలై 18: అక్షరం న్యూస్

మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నేరేడుచర్లలోని స్పందన జూనియర్ కళాశాలలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు పల్లెపంగు నాగరాజు, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు రాపోలు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి గుంటకండ్ల జగదీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు తక్కెల్ల నాగార్జున, బీఆర్ఎస్వీ నాయకులు దిరావత్ శివ నాయక్, వంశీ, సాయి, గణేష్, భారతి, బిందు, జ్యోతి, పద్మ, సుధా, విశాలి, విద్యార్థులు పాల్గొన్నారు.



## వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం..






- **మేయర్ మహంకాళి స్వామి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వర్షా కాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శనివారం వివిధ డివిజన్ లలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు నాలా పూడిక తీత పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గత నాలుగు నెలలుగా సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కువగా ప్రభావం చూపే నాలాల్లో పూడిక తీత పనులు నిర్వహించడం జరిగిందని అన్నారు . అలాగే నాలా లో పెరిగిన పిచ్చి చెట్లు తొలగించడంతో నీళ్ళు ఎక్కడా నిలువకుండా సాఫీగా ప్రవహించి వరద ముప్పు ఉండదని అన్నారు. ఎం ఎల్ ఎ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వరద ప్రభావం చూపే ప్రాంతాల్లో కాంక్రీట్ తో కాలువల నిర్మాణం చేపట్టారని అన్నారు. ఉష్ణోగ్రతలు తగ్గిన నేపథ్యంలో రోడ్ల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. అంటువ్యాధుల నివారణపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు. కాగా మేయర్ ఉదయం 38, 39 డివిజన్ లలో ప్రవహిస్తున్న పెద్ద నాలాలో జరుగుతున్న పూడిక తొలగింపు పనులను స్థానిక కార్పొరేటర్ నెలకంటి రాముతో కలిసిపర్యవేక్షించారు. అనంతరం 46 వ డివిజన్ లో ట్రాన్స్ జెండర్ లకు కేటాయించిన ఇంటి స్థలాల ప్రాంతాన్ని పరిశీలించి అత్యవసరంగా శుభ్రం చేసి చదును చేయించవల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . ఆ తరువాత మేడిపల్లి , పి కె రామయ్య కాలనీ లలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. ప్రతిపాదిత కాలువల నిర్మాణ ప్రాంతాలను కూడా పరిశీలించారు. అనంతరం పి జి కళాశాల లో ఉపన్యాసకులు , విధ్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయశీ మూల నుండి ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి వైపు రోడ్డు వెడల్పు చేయడానికి గల అవకాశాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి , డేవిడ్ రాజు నగర పాలక సంస్థ టి పి ఓ నవీన్ , ఎ ఇ తేజస్విని , నాయకులు మడిపెల్లి మల్లేశం, గడ్డం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





## ఎన్టిపిసి జెడ్పిలో జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమగ్ర శిక్షణ విజయవంతం





జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహించిన సమగ్ర శిక్షణ శనివారం విజయవంతంగా ముగిసింది. జూలై 16 నుంచి 18 వరకు రామగుండం మండలం జ్యోతినగర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ శిక్షణలో జిల్లాలోని జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.శిక్షణను జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి డా. పి.ఎం. షేక్ పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపడేలా ఆధునిక బోధనా విధానాలను అనుసరించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో విస్తృతంగా వినియోగించాలని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ జీవశాస్త్ర ఫోరం రూపొందించిన టీచింగ్ డైరీని డా. పి.ఎం. షేక్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల బోధనా ప్రణాళిక, దినచర్య నిర్వహణ, విద్యార్థుల అభ్యాస పురోగతి నమోదు వంటి అంశాల్లో ఈ డైరీ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ, దీన్ని రూపొందించిన ఫోరం సభ్యులను అభినందించారు.ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులే విద్యా వ్యవస్థకు వెన్నెముక అని డా. పి.ఎం. షేక్ అన్నారు. నిరంతరం వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించేలా బోధన సాగించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో అమలు చేస్తే ప్రభుత్వ విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.కోర్సు డైరెక్టర్ జ య ం ం ా జ నాయకత్వంలో నిర్వహించిన శిక్షణలో వనరుల వ్యక్తులు జి. అంజన్ కుమార్, ఎస్. కృష్ణమోహన్, కె. మహిపాల్ రెడ్డి, గోదారి మల్లేష్ తదితరులు సమగ్ర విద్య, అభ్యాస ఫలితాల మెరుగుదల, సమ్మిళిత విద్య, పాఠశాల భద్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, సమాచార సాంకేతిక వినియోగం, ప్రయోగశాల నిర్వహణ, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, సమగ్ర పురోగతి కార్డు వంటి అంశాలపై శిక్షణ అందించారు.మూడు రోజుల శిక్షణతో ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థి కేంద్రిత అభ్యాసం, అభ్యాస ఫలితాల ఆధారిత బోధన, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సమగ్ర అవగాహన లభించిందని పాల్గొన్న ఉపాధ్యాయులు తెలిపారు. జిల్లా విద్యాశాఖ చేపట్టిన ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల పెంపునకు దోహదపడిందని అభిప్రాయపడ్డారు.





## దూప దీప నైవేద్య అర్చకుల మండల నూతన కమిటీ ఎన్నిక

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 18/అక్షరం న్యూస్:-

భీమదేవరపల్లి మండల కేంద్రంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం దూపదీప నైవేద్య అర్చకుల మండల స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు గణేష్ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా బూరుగుపల్లి అఖిల్ సాయిశర్మ, ఉపాధ్యక్షుడిగా గుడికందుల రమేషాచారి, కార్యదర్శిగా గుండ్ల శ్రీరామశర్మ, కోశాధికారిగా అనుముల ప్రవీణ్ శర్మ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొండ్ర హరీష్, తిముగుల సదాశివశర్మ, శ్రీరామశర్మ, ఉప్పల కోటిచారి తదితరులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సమావేశంలో పాల్గొన్న అర్చకులు అభినందించారు. అర్చకుల సంక్షేమం సంఘ



బలోపేతం ఆలయ సంప్రదాయాల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో మండలంలోని పలువురు అర్చకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘనంగా ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు....

- కేక్ కట్ చేసి సేవా సంకల్పం చాటిన బీఆర్ఎస్ నాయకులు



సూర్యాపేట /నేరేడుచర్ల, జూలై 18: అక్షరం న్యూస్

నేరేడుచర్ల మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. జగదీష్ రెడ్డి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి యశోద రాములు, చిత్తలూరి సైదులు, వస్కుల సుదర్శన్, జ్యోతి శేఖర్, మహమ్మద్ షాహిన్ హుస్సేన్, గుర్రం మార్కండేయ, ఇనపాల పిచ్చిరెడ్డి, పాల్వాయి కృష్ణమూర్తి, లకుమల్ల రవీందర్, లావుడ్య శ్రీను నాయక్, లంకెపల్లి నాగార్జున, చిట్యాల శ్రీను, సైదిరెడ్డి, పంగ శ్రీను, రామస్వామి, సులువ యాదగిరి, మహిళా నాయకురాళ్లు పోరెడ్డి శ్వేతారెడ్డి, మాజీ సర్పంచ్ నన్నెపంగ లక్ష్మీతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కష్టాల్లో చదువుతున్న విద్యార్థికి అండగా లయన్స్ క్లబ్

- పేద విద్యార్థి ముఖంలో చిరునవ్వు నింపిన లయన్స్ క్లబ్



సూర్యాపేట /నేరేడుచర్ల, జూలై 18: (అక్షరం న్యూస్)

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు షేక్ యూసుఫ్ అధ్యక్షతన పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి అయ్యప్పకు సుమారు రూ.2 వేల విలువైన వస్త్రాలను అందజేశారు. ఈ వస్త్రాలను క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా చైర్‌పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ, అయ్యప్ప తల్లి నాగమ్మ ఎన్నో కష్టాలు పడుతూ, యాచిస్తూ తన కుమారుడిని చదివించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆమె సంకల్పానికి అండగా నిలుస్తూ లయన్స్ క్లబ్ అందిస్తున్న సహాయం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. అయ్యప్ప ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గుండా సత్యనారాయణ, జీఎంటీ లాయర్ విశ్వనాథం, సభ్యులు శావయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, జ్యోతి నాగమణి, రషీద్ ఖాన్, జానయ్య, నరసింహారావు, బికోజి పాల్గొన్నారు.అవసరమైతే దీనిని ఇంకా పత్రికా శైలిలో మరింత ప్రభావవంతంగా కూడా సిద్ధం చేయగలను.

## లోక్ అదాలత్ ల తో సత్వర న్యాయం సాధ్యం:అదనపు జిల్లా న్యాయ మూర్తి కోట్ల లావణ్య బాల్ రెడ్డి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లోక్ అదాలత్ సత్వర సత్వర న్యాయం సాధ్యపడుతుందని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి కోట్ల లావణ్య బాల్ రెడ్డి అన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని అదనపు జిల్లా ,2 వ అదనపు మున్సిఫ్ కోర్టులలో శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించిన లోక్ అదాలత్ లలో వారు మాట్లాడారు. లోక్ అదాలత్ లలో రాజీ పడ్డ కేసులలో ఒకరు గెలిచి మరొకరు ఓడినట్టు కాదన్నారు.లోక్ అదాలత్ లలో రాజీ కుదుర్చుకుంటే ఎలాంటి అప్పీళ్లకు అవకాశం లేదని అన్నారు.అనంతరం ఆయా కోర్టులలో వివిధ కేసులలో న్యాయమూర్తులు రాజీ కుదుర్చారు.,ఇక్కడ 2 వ అదనపు న్యాయమూర్తి శ్రీనిజ కోహిర్కర్,లోక్ అదాలత్ సభ్యులు నడిపల్లి కిషన్ రావు, ఎం డి ఉమర్ , బార్ అసోసియేషన్ ప్రతినిధులు అమరేందర్ రావు,కుడిది వెంకటేష్,గుజ్జేటి సత్యనారాయణ,ముచ్చకుర్తి కుమార్,గజ్జెల ప్రసన్న,ఆసంపల్లి రవీంద్ర ,ముక్కెర అంజలి,జవ్వాజి శ్రీనివాస్,మార్కాపురి తిలక్ తో పాటు సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు మేడ చక్రపాణి,గోపాల్ రెడ్డి,చందాల శైలజ ,సదన్ కుమార్,ఎరుకల ప్రదీప్ కుమార్ ,గూడెపు వెంకటేష్ ఉన్నారు.



# ప్రజల భద్రతే పోలీసుల తొలి బాధ్యత ఎస్పీ నరసింహ





- నేరస్తులపై కఠిన చర్యలు.. పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం
- వారాంతపు పరేడ్‌లో పోలీసులకు ఎస్పీ కీలక సూచనలు
- ఫిట్‌నెస్, క్రమశిక్షణతో ప్రజాసేవలో ముందుండాలి: ఎస్పీ..

సూర్యాపేట టౌన్ , జూలై 18: (అక్షరం న్యూస్)

జిల్లా పోలీసు సిబ్బందిలో సమన్వయం, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి శనివారం వారాంతపు పోలీసు పరేడ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన కవాతును ఆయన పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా పనిచేయాలని, బాధితులకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని సూచించారు. నేరాలకు పాల్పడే వారిపై, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.విధి నిర్వహణలో లేదా వ్యక్తిగతంగా ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఒత్తిడితో కూడిన విధుల్లో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ వ్యాయామం, యోగా అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరసింహచారి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, నారాయణరాజు, సీఐలు వెంకటయ్య, రాజశేఖర్, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## విద్యార్థి విజయానికి కుటుంబం--పాఠశాల కలిసొస్తేనే బంగారు భవిష్యత్...





- తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమన్వయమే విద్యార్థుల విజయానికి బలమైన పునాది

నేరేడుచర్ల, జూలై 18: అక్షరం న్యూస్

పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నేరేడుచర్లలో శనివారం తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఏఏపీసీ చైర్మన్ ఇంజమూరి శ్రావణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, విద్యాభివృద్ధి మెరుగుపడతాయని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు నమ్మకంతో అధిక సంఖ్యలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం సంతోషకరమని పేర్కొన్నారు. పాఠశాల నమోదు సంఖ్య పెరుగుతున్నందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థికి కుటుంబమే తొలి పాఠశాల, తల్లిదండ్రులే తొలి గురువులని అన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటే విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. ఈ దిశగా ప్రతి తల్లిదండ్రి పాఠశాల సమావేశాలకు తప్పకుండా హాజరై విద్యార్థుల పురోగతిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీలో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ






జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీకి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కళావతి, కార్యదర్శి జయప్రద, క్లబ్ ప్రతినిధులు మల్లికార్జున్, రాజేందర్ తదితరులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.వివిధ ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన నిరాశ్రయులకు ఎంపీ వంశీకృష్ణ కృత్రిమ అవయవాలను అందజేశారు. సమాజ సేవలో భాగంగా కళావతి ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన, అమలుపై తీవ్ర విమర్శలు చేశారు. దివంగత కాకా వెంకటస్వామి కలల ప్రాజెక్టు ప్రాణహిత--చేవెళ్లకు బదులుగా కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలే సామాజిక మాధ్యమాల ద్వారా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రాజెక్టు నిర్వహణలో లోపాల వల్ల భారీగా విద్యుత్ వృథా అవుతోందని పేర్కొన్నారు.ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును గ్రావిటీ విధానంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాక ఆసుపత్రులకు మాత్రమే వెళ్తున్నారని, దీనిని ప్రజలు గమనించాలని అన్నారు.మంత్రి వివేక్ వెంకటస్వామి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని, దీనిని జీర్ణించుకోలేక కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని అన్నారు. యువతను తప్పుదారి పట్టించేలా వ్యాఖ్యలు చేయవద్దని కేటీఆర్‌కు సూచించారు.అలాగే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కూడా విమర్శలు చేస్తూ, ప్రశ్నాపత్రాల లీకేజీల వంటి అంశాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనకు ప్రజలు సహకరించాలని వంశీకృష్ణ కోరారు. కేటీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ బంక రామస్వామి రమాపతిరావు గంగాధర్ తానిపర్తి గోపాలరావు బెన్నీ గోపాల్ త్రివేది పాల్గొన్నారు.





## ప్రమాదంలో గాయపడిన ఎర్రం శంకర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రామగిరి, పెద్దపెల్లి జిల్లా జూలై 18 (అక్షరం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు ఎర్రం శంకర్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందారు. సర్జరీ అనంతరం ఇంటికి చేరుకున్న శంకర్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు ఆయనకు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవీన దివ్య సుధాకర్, లదనాపూర్ గ్రామ సర్పంచ్ మనం రామచంద్రరావు, మాజీ సర్పంచ్ ఏలే రామ్మూర్తి, ఎరుకల బాబురావు, ఉప సర్పంచ్ యాసం సతీష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సది, చింత మహేందర్, ఈదునూరి తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

**•ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం: రచ్చ శ్రీనివాస్.**



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 18 / : శనివారం రోజు రచ్చ శ్రీనివాస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ ఆరోపించారు. పట్టణ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు బోడపట్ల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, రైతులకు సంబంధించిన హామీలు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన భరోసా, మహిళలకు సంబంధించిన పథకాల అమలులో ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. రైతుల సమస్యలు, ధాన్యం కొనుగోలు, సాగునీటి అంశాలు, గ్రామీణాభివృద్ధి, రోడ్లు, విద్యుత్, వైద్య రంగాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం రాజకీయ ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. యువతకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు ధర, పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వంపై బీజేపీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని రచ్చ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కమిటీ కారీ కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డమాని నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం రాజు గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, శక్తి కేంద్రం ఇన్చార్జి పత్తి రాములు, రామోజీ హరికృష్ణ, పట్టణ కార్యదర్శి పాసికంటి శ్రీనివాస్, జిల్లా బీజేవైఎం యువ మోర్చా నాయకుడు కంతుల శంకర్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంత్, బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, బందేలా విష్ణు, రచ్చ రాము, తదితరులు పాల్గొన్నారు.

## శారీరక వికలాంగుడు స్వామి నాయక్ ప్రతిభకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశంసలు.



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 18 / :

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాకు చెందిన శారీరక వికలాంగుడు స్వామి నాయక్ అసాధారణ ప్రతిభను యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండలో చూసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అబ్బురపడ్డారు. చేతులు లేకపోయినా, కాళ్ల వేళ్ల సహాయంతో మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా ఆపరేట్ చేయడంతో పాటు, అదే కాళ్ల వేళ్లతో తెల్ల కాగితంపై "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ధన్యవాదాలు" అని రాయడం అక్కడ ఉన్న వారందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. స్వామి నాయక్ ప్రతిభను అభినందించిన బీర్ల ఐలయ్య , జనగామ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆయనకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామి నాయక్‌ను శాలువాతో సన్మానించి, ఆయన ఆత్మవిశ్వాసం, పట్టుదలను బీర్ల ఐలయ్య ప్రశంసించారు.

## సిపిఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 18: మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 24, 25 తేదిలలో జరుగన న్న సిపిఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి కోరారు. వ ండల కేంద్రంలో సిపిఐ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను సిపిఐ నాయకులు శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, కందుకూరు మల్లేషం, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంతర కృషి





**•ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.**

**•అశ్వరావుపేట నియోజకవర్గంలో విస్తృత పర్యటన.**

**•రూ. 3.14 కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు.**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వరావుపేట / జూలై 18 / అక్షరం న్యూస్ -: అన్ని ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించారు. రూ. 3.14 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ, అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ ా ట్ల ా డ ు త ూ . . నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని తెలిపారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం ఇలా..

ఆశన్నగూడెం నుంచి పర్యటన ఆరంభమై..అల్లిగూడెం, ఊట్లపల్లి, మల్లాయగూడెం, అనంతారం, గాండ్లగూడెం, జెట్టివారిగూడెం, కొత్తూరు, మామిళ్ళవారిగూడెం, పాకలగూడెం, అసుపాక గ్రామాలలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను వారు ప్రారంభించారు. అలాగే గుమ్మడివల్లి గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి నిర్మించిన వీఓ భవనంతో పాటు సీసీ రోడ్డును ప్రారంభించారు. అసుపాక గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోర్ వెల్, సీసీ రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అశ్వారావుపేటలో పర్యాటక రంగాన్ని పెంపొందించేలా నిర్మాణంలో ఉన్న కొమరం భీమ్ ఇకోపార్క్ పనులను ప్రజాప్రతినిధులు క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

ఇదే క్రమంలో నూతన పనులకు శ్రీకారం చుడుతూ.. రమణక్కపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి, తోగ్గూడెం గ్రామంలో తాగునీటి సమస్య నివారణకై బోర్ వెల్ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపనలు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరిష్కారమయ్యే పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకూడదని, స్థానిక సమస్యలను అధికారులు వెంటనే ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో అశ్వరావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మా రాంబాబు, ఎమ్మార్వో కోల లక్ష్మి నారాయణ , ఎంపీవో రామ కోటి రెడ్డి, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా రహదారుల ప్రగతికి తుమ్మల చొరవ



**•మంత్రి ప్రత్యేక కృషితో రూ.94.50 కోట్ల మంజూరు..**

**•ఆరు కీలక రహదారుల అభివృద్ధికి పరిపాలన అనుమతులు..**

**•మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల..**

ఖమ్మం జిల్లా / ఖమ్మం టౌన్ / జూలై 18 / అక్షరం న్యూస్ -:

ఖమ్మం జిల్లా రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని ఆరు ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం మొత్తం రూ.94.50 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధుల మంజూరులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, నిరంతర కృషి కీలకంగా నిలిచింది. ఖమ్మం నియోజకవర్గ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న రహదారుల సమస్యలను మంత్రి తుమ్మల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేశారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం రవాణా, రహదారులు ఒ భవనాల శాఖ ద్వారా జీవో ఆర్టీ నెం.399లిలి జారీ చేస్తూ పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా రహదారుల అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర రవాణా, రహదారులు ఒ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### జిల్లా అభివృద్ధికి కొత్త ఊపు..

అభివృద్ధి చేయనున్న ఈ రహదారులు ఖమ్మం జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే కీలక మార్గాలు. వర్షాకాలంలో దెబ్బతిన్న రహదారుల కారణంగా ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారుల అభివృద్ధితో ప్రయాణ సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, రైతులు తమ పంటలను మార్కెట్లకు సులభంగా తరలించే అవకాశం లభించనుంది. జిల్లా ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కూడా ఇది ఎంతో దోహదం చేయనుంది.

మంజూరైన పనుల వివరాలు

### మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్ (ఎండీఆర్) పథకం కింద చేపట్టనున్న పనులు..

పండితాపురం -- పాపాటపల్లి రహదారి (కి.మీ. 0/0 నుంచి 6/0 వరకు) -- రూ.16.50 కోట్లు

ఏలేశ్వరం -- ఖమ్మం ఆర్‌డబీ రహదారి మెరుగుదల, జింకలతండా వరకు (కి.మీ. 8/9 నుంచి 10/9 వరకు) -- రూ.21.00 కోట్లు

ఖమ్మం మున్సిపల్ పరిధిలో మధురానగర్ -- కొత్తగూడెం రహదారి (కి.మీ. 0/0 నుంచి 2/6 వరకు) -- రూ.15.00 కోట్లు

మంచుకొండ -- వి.వి.పాలెం రహదారి, గట్టికుంటతండా, మల్లేపల్లి, చింతగుర్తి మీదుగా (కి.మీ. 0/0 నుంచి 8/4 వరకు) -- రూ.16.00 కోట్లు

పంగిడి -- విక్రమ్‌నగర్ రహదారి, ఎన్.వి. బంజారా, రాజబలినగర్ మీదుగా (కి.మీ. 0/0 నుంచి 9/7 వరకు) -- రూ.18.00 కోట్లు

పీడబ్ల్యూడీ రోడ్డు -- వేపకుంట్ల రహదారి, బల్లేపల్లి, బాలక్‌పేట, చేరువుకమ్ము తండా మీదుగా (కి.మీ. 0/0 నుంచి 5/3 వరకు) -- రూ.8.00 కోట్లు

ఈ పనుల కోసం మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని రహదారులను ఆర్‌డబీ శాఖకు బదిలీ చేస్తూ, ఆర్థిక శాఖ అంగీకారంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### త్వరలో పనుల ప్రారంభం..

ప్రభుత్వం ఇంజినీర్-ఇన్-చీఫ్‌కు తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఖమ్మం జిల్లాకు రూ.94.50 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా అభివృద్ధికి ఇది మరో మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడుతున్నారు.

## నేడు గోదావరిఖనిలో అఖిల భారతీయ కోయిల పెన్షనర్స్ మహాసంగ్ తొలి ద్వైవార్షిక మహాసభలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : అఖిల భారతీయ కోయిల పెన్షనర్స్ మహాసంగ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) తొలి ద్వైవార్షిక మహాసభలు జూలై 19న ఆదివారం ఉదయం 9 గంటలకు గోదావరిఖనిలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో జరగనున్నాయి. మహాసభలకు బీఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి, కోల్ ఇండియా మాజీ చైర్మన్ పి.ఎం. ప్రసాద్, నేషనల్ సేఫ్టీ బోర్డు సభ్యుడు రమేష్ భలేవార్ ముఖ్య అతిథులుగా హాజరవుతారు. అలాగే పెన్షనర్స్ నాయకులు మంద రమాకాంత్, పులి రాజారెడ్డి, వీరమనేని రవీంద్రరావు, ముత్యాల బాలయ్యతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. సింగరేణి విశ్రాంత కార్మికుల సమస్యలు, సంక్షేమ అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై మహాసభల్లో చర్చించి కీలక తీర్మానాలు చేయనున్నట్లు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి కోరారు.

# పల్లె జనాల గుండె చప్పుడై పచ్చని పొలాల గూటికి చేరిన పొంగులేటి





ఖమ్మం జిల్లా / కూసుమంచి / జూలై 18 / అక్షరం న్యూస్ –: : పచ్చని చేలల్లో వరి నాట్లు వేస్తూ.. పల్లె ప్రగతికి ప్రాణం పోస్తున్న శ్రమజీవుల చెంతకు పాలేరు ఆత్మీయ బంధువు కదిలివచ్చారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా మల్లాయిగూడెం ముగించుకుని మార్గమధ్యంలోని లింగారం తండా, జుజ్జులరావ్ పేట గ్రామ శివార్ల మీదుగా కోక్యా తండాకు వెళ్తున్న క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. అక్కడ శ్రమిస్తున్న మహిళా కూలీలను చూసి తన కాన్వాయ్‌ను ఆపి వాహనం దిగారు. హోదాల సరిహద్దులు వీడి, నిరాడంబరంగా నేరుగా ఆ పల్లె పడతుల వద్దకు వెళ్లి వారి కష్టసుఖాలను, అవసరాలను ఎంతో ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి పేదవారికి రాజకీయం లేని 'ఇందిరమ్మ ఇళ్ల' వెలుగులు



# పాలేరు ప్రగతి పనుల్లో వేగం పెంచండి



**●నాణ్యతలో రాజీ పడితే సహించేది లేదు..**

**●గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి..**

**'●ప్రజా దర్బార్' దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి..**

**●ఉన్నత స్థాయి సమీక్షలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం..**

ఖమ్మం జిల్లా / కూసుమంచి / జూలై 18 / అక్షరం న్యూస్ –: : పాలేరు నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, ప్రజలకు వీటి ఫలాలు త్వరితగతిన అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. శనివారం కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి పురోగతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లతో కలిసి మంత్రి వివిధ శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంజినీరింగ్ శాఖల వారీగా ఇప్పటివరకు మంజూరైన పనులు, టెండర్ల ప్రక్రియ, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సాగుతున్న పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన టెండర్ల అడ్డంకులను వెంటనే తొలగించాలని ఆదేశించారు.

**గడువు దాటితే కుదరదు..**

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పెండింగ్ బిల్లుల వివరాలను వెంటనే సమర్పించాలని సూచించారు.

**శాఖల మధ్య సమన్వయం ముఖ్యం..**

అభివృద్ధి పనులు వేగంగా సాగాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం చాలా ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. అధికారులు ఒకరితో ఒకరు చర్చించుకుంటూ ముందుకెళ్లాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. 'ప్రజా దర్బార్' వేదికగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, వీటికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో భూముల రీ-సర్వే ప్రక్రియకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పాలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి, నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి, మండల ప్రజల సహకారంతోనే రెండేళ్ల ప్రయాణం విజయవంతం



**చొప్పదండి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి/ కరీంనగర్,జులై 18 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ గా తన రెండేళ్ల పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తూరి మహేష్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ రెండేళ్ల ప్రయాణంలో నన్ను నమ్మి,నాతో కలిసి నడిచి,ప్రతి అడుగులోనూ అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు అని ఆయన అన్నారు.

**సత్యం అన్న ఆశీస్సులే బలం :**

ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించే అవకాశం కల్పించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ప్రేమ, నమ్మకం,సహకారం తన జీవితంలో ఎప్పటికీ మరువలేనని కొత్తూరి మహేష్ కొనియాడారు.చొప్పదండి మండల, పట్టణ రైతులు, ప్రజలు, నాయకులు,పాత్రికేయులు,శ్రేయోభిలాషులు,అధికారులు,మార్కెటింగ్ సిబ్బంది,ట్రేడర్స్,హమాలీలు ఇలా ప్రతిఒక్కరిసహకారంతోనే కమిటీ కార్యకలాపాలు సజావుగా సాగాయని పేర్కొన్నారు.

**సేవే లక్ష్యం**

మీ అందరి ఆశీర్వాదం,సూచనలు, ప్రోత్సాహమే ఈ విజయానికి కారణం.ఈ పదవి నాది మాత్రమే కాదు,మీ అందరి ప్రేమకు,నమ్మకానికి ప్రతీక" అని ఆయన అన్నారు.

ప్రత్యక్షంగా,పరోక్షంగాసహకరించిన ప్రతిఒక్కరికీశిరస్సువంచిన మస్కరిస్తున్నానని,మీ అభిమానం,ఆదరణ ఎప్పటికీ ఇలాగే ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.సేవే నా ధ్యేయం,ప్రజల సంక్షేమమే నా లక్ష్యం.మీ ఆశీస్సులతో భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజల కోసం పని చేస్తాను అని చొప్పదండి పట్టణ,మండల ప్రజలకు నేను జీవితాంతం రుణపడి ఉంటాను" అనికొత్తూరి మహేష్ హామీ ఇచ్చారు

## రాజీ మార్గమే రాజ మార్గం

**-జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్.**




పెద్దపల్లి జిల్లా/ సుల్తానాబాద్/ జులై 18/ అక్షరం న్యూస్.

రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సత్వర న్యాయం అందుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇరు వర్గాల రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవచ్చనీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ్య ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ కేసులకు సంబంధించిన దాదాపు కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్,, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆవుల శివకృష్ణ, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, న్యాయవాదులు బోయిని భూమయ్య, పెగడ శ్యాం సుందర్, మల్యాల కరుణాకర్, అంబాల నర్సయ్య, మాదూరి పృథ్వీ, వేముల స్నేహ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్యుడిలా ఎంపీ రఘురాం రెడ్డి



**తోపుదు బండి వద్ద టిఫిన్, టీ స్టాల్ వద్ద చాయ్!**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వరావుపేట / జూలై 18 / అక్షరం న్యూస్ –:

:ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి తనదైన శైలిలో సామాన్యులతో తరచూ మమేకమవుతారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం మీదుగా వెళ్తుండగా..దారి పక్కన ఉన్న ఒక చిన్న తోపుడు బండి వద్ద వాహనాన్ని ఆపించారు. అక్కడ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులతో



కలిసి వేడివేడి ఇడ్లీ, వడలను రుచి చూశారు. టిఫిన్ తిన్న అనంతరం ఎంపీ స్వయంగా ఆ మహిళా విక్రేత వద్దకు వెళ్లి, "

ఇడ్లీ చాలా బాగుందమ్మా" అని మెచ్చుకున్నారు. ఎంపీ గారి నోట ఆ మాట విన్న ఆ మహిళా చిరు వ్యాపారి ముఖంలో ఆనందం వెల్లివిరిసింది.

**చాయ్ తాగుతూ.. కార్యకర్తలతో ముచ్చట్లు..**

అనంతరం పలు గ్రామాల్లో పర్యటించిన ఎంపీ..ఎంపీ ల్యాడ్స్, ఎంజిఎన్ఆర్ ఎస్ నిధులు రూ. 3.15 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అశ్వరావుపేట చేరుకున్నాక..అక్కడ స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని టీ స్టాల్ వద్ద వాహనాన్ని నిలిపి, సాధారణ వ్యక్తిలా అక్కడికి వెళ్లి చాయ్

తాగారు. పార్టీ శ్రేణులు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో సరదాగా ముచ్చటించారు.

?ప్రజా ప్రతినిధిగా ఉండి కూడా ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా.. అందరితో కలిసిపోతూ.. ఇలా కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం పట్ల పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సహాయం



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 18:హెడ్ కానిస్టేబుల్ సామలశ్రీనివాస్ కుటుంబానికి శనివారం రఘునాథపల్లి పోలీసులు రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే.. రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీల్లో భాగంగా ఇటీవల నర్సంపేటకు వెళ్లి అక్కడే గుండెపోటుకు గురై అకాల మరణం చెందాడు. కాగా, శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ సిబ్బంది కలిసి తమ వంతుగా సాయం అందించాలని భావించి ఈ ఆర్థిక సాయం చేసినట్లు వారు తెలిపారు.

## వరుణుడి కరుణ కోసం 'కప్పతల్లి' ఆట



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -18(అక్షరం న్యూస్ )

వరుణుడి కరుణ కోసం కర్రకు కప్పతల్లిని కట్టి ఇంటింటా నీరు పోస్తూ వర్షాలు కురువాలని ఓ ఊరి గ్రామస్తులు వినూత్న ప్రయత్నం చేశారు. ఇది పాత తరం ఆచారమే అయినా వర్షాలు కురువక అల్లాడుతున్న రైతులు, ప్రజలు వర్షాలు కురువాలని వేడుకుంటూ కప్పతల్లిపై నీరు పోస్తూ మట్నక్కులు చెల్లించున్న తీరు ఇది. ముస్తాబాద్ మండలం గన్నేవారి పల్లి సర్పంచ్ రేసు రఘు, పంచాయతీ పాలక వర్గం, గ్రామస్తులు, రైతులు కర్రకు కప్పతల్లిని కట్టిన చిన్నారులు ఇంటింటా తిరుగుతూ రాగా, ప్రతి ఇంటి గుమ్మం ఎదుట కప్పతల్లిపై నీరు పోస్తూ వర్షాలు కురువాలని, సాగు చేసిన పంటలు కాపాడాలని వేడుకున్నారు. వర్షాకాలం ఆరంభమై దుక్కులు దున్నిన రైతులు పలు రకాల పంటల సాగుకు అవసరమైన విత్తనాలు విత్తారు. అప్పుడప్పుడు పడిన చిరుజల్లులే తప్ప ఓ మట్టస్తారు వర్షాలు కురిసిన దాఖలాలే లేవు. ఈ కారణంగా దుక్కులో విత్తిన విత్తనాలు మట్నలకెత్తక పోగా.. కాస్త తడిగ ఉన్న భూముల్లో మట్నలకెత్తిన మట్నలకలు వాడిపోవడంతో ఆవేదనలో మునిగిన రైతులు వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. తాము చేసే ప్రయత్నాలు చేస్తే వరుణుడి కరుణతో వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో కర్రకు కట్టిన కప్పతల్లిని చ కేరింతలు వేస్తూ ఊళ్లోని ఇంటింటా తిప్పారు. గ్రామస్తులు తమ గుమ్మం ఎదుట కప్పతల్లిపై నీరు పోసి వర్షాలు కురువాలని మట్నక్కుకున్నారు


## అన్నదాతకు సాగునీటిని అందించి ఆదుకోవాలి
## కన్నెపల్లి పంపులను వెంటనే ప్రారంభించాలి



చొప్పదండి /కరీంనగర్, జులై 18 (అక్షరం న్యూస్ )

ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని తాజా మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు.వర్షాకాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఆశతో అప్పులు చేసి విత్తనాలు కొనుగోలు చేసి పొలాల్లో విత్తిన రైతులు ఇప్పుడు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. వరి నార్లు పోసి, అవి ముదిరిపోతున్నా పొలాల్లో నాటేందుకు నీరు లేక రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు.వ్యవసాయం పూర్తిగా ప్రకృతిపై ఆధారపడినప్పటికీ, ప్రకృతి సహకరించని సమయంలో రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుతం రైతులకు ప్రధాన ఆశ కాలువల ద్వారా అందే సాగునీరేనని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు.ముఖ్యంగా కన్నెపల్లి పంపులను తక్షణమే ప్రారంభించి కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయడం ద్వారా వేలాది ఎకరాల్లో నిలిచిపోయిన సాగును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో భారీగా పెట్టుబడులు పెట్టారని, ఈ దశలో సాగునీరు అందకపోతే వారికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.రైతు నష్టపోతే దాని ప్రభావం కేవలం ఒక కుటుంబంపైనే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తంపైనా పడుతుందని అన్నారు. వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులు, వ్యవసాయంపై ఆధారపడిన అనేక కుటుంబాల జీవనోపాధి రైతు పంటపైనే ఆధారపడి ఉంటుందని గుర్తు చేశారు.దేశానికి వెన్నెముకైన రైతును కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, రైతు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటాయని అన్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి సాగునీటిని అందించే దిశగా అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు.ఇది ప్రభుత్వాన్ని విమర్శించడానికి కాదు. రైతుల పక్షాన, వారి ఆవేదనను ప్రభుత్వ దృష్టికి కి తీసుకెళ్లే ఒక హృదయపూర్వక విజ్ఞాపన మాత్రమే. రైతును కాపాడితేనే వ్యవసాయం నిలబడుతుంది... వ్యవసాయం నిలబడితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఉద్ఘాటించారు.

## ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంపై అవగాహన అవసరం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 18: ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమం(ఎస్ఐఆర్)పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి అన్నారు. రఘునాథపల్లిలో ఎస్ఐర్ లో భాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలు నింపే విధానం, నింపిన వివరాలపై ప్రజలకు కాంగ్రెస్ నాయకులు శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోళ్ల రవి. ఎండి. బాషమియా, మహ్మద్ ఇబ్రహీం పాష, కడారి రవి, శాగ శ్రీనివాస్, శాతరాసి శ్రీనివాస్, కడారి చిన్ననాగేష్, బిర్రు మధు, రాజు, మహేందర్, వెంకటనర్సు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# వర్షాలు తక్కువ రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి





- శాస్త్రవేత్తల సూచనల ప్రకారం సాగు విధానాలు మార్చుకోవాలి..
- కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రూ.4.61 కోట్లతో ప్రగతి పనులకు శంకుస్థాపన.. చెక్కుల పంపిణీ..

ఖమ్మం జిల్లా / కూసుమంచి / జులై 18 / అక్షరం న్యూస్ -:

ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు మొండిపట్టు వీడి, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని, అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో మంత్రి,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మండల పర్యటనలో భాగంగా మంత్రి, పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు. మల్లాయిగూడెంలో రూ. 2.52 కోట్లతో పెరికసింగారం ఎన్ఎస్పీ కెనాల్ నుంచి భగవాన్ తండా మీదుగా మల్లాయిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కోక్యా తండాలో రూ. 1.69 కోట్లతో లింగారం తండా నుంచి లోక్యా తండా ఎన్ఎస్పీ కాలువ వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకు, అగ్రహారంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా సంక్షేమ చెక్కుల పంపిణీ జరిగింది. మండల వ్యాప్తంగా 66 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 111 మంది బాధితులకు రూ. 35.16 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా' అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు.ప్రజాప్రభుత్వం పేదవారికి అండగా పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డుల జారీ చేశామన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు త్వరలో ఇస్తామని, మూడో, నాలుగో విడతల ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయని మంత్రి అన్నారు. రైతు భరోసా ఎకరాకు 6 వేలు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతుల కల్పన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుంది కడియం తీరు



**-స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 18: రైతుల పట్ల కడియం శ్రీహరికి ఏమాత్రం చిత్తు శుద్ధి లేదని, కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు... ఆయన పని తీరు ఉందని స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. ప్రత్యేక ఓటు నమోదు (ఎస్ఆర్) కార్యక్రమాన్ని మండలంలోని ఖిలాషాపూర్ లో శనివారం పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 72 శాతం, రాష్ట్రంలో 40 శాతం మాత్రమే ఓటు నమోదు జరిగిందని, బీఎల్వోలకు సరైన శిక్షణ ఇవ్వకుండా కార్యక్రమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవ చేశారు. ఓటు చోరీ జరుగకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలను సూచించారు, నియోజకవర్గంలో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే కడియం శ్రీహరి నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నాడని, దేవాదుల ప్రాజెక్టు థర్డ్ ఫేస్ పనులు పూర్తికావడానికి రూ.2500కోట్లు అవసరం ఉండగా, ఆరు సార్లు మంత్రులను తీసుకెళ్లి రూ.194 కోట్లు మాత్రమే కెటాయించేటట్లు చర్యలు తీసుకున్నాడని. రైతుల పట్ల కడియం శ్రీహరికి ఏమాత్రం చిత్త శుద్ధి లేదని' స్పష్టమవుతుందని, థర్ ఫేస్ పనులు పూర్తయితే ఆరు లక్షల ఎకరాలకు సాగు నీరు అందే అవకాశముందని, మూడు మోటార్లు నడుపాల్సిన అవరం ఉండగా, ఒకే ఒక్క మోటారుతో నీటిని లిఫ్ట్ చేస్తూ కడియం శ్రీహరి ఆ నీటిని నెత్తిన చల్లు కోవడం విడ్డూరంగా ఉందని, రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్నామని గొప్పలు చెప్పుకునే కడియం శ్రీహరి పని తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుందని ఎద్దేవ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నియోజవర్గ ఇన్చార్జీ వై.కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, సర్పంచ్ శాగ కవిత, జిట్టే వీరస్వామి, మహిపాల్ రెడ్డి, శాగ అశోక్, రాజయ్య, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





**గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి..**

**ప్రోటోకాల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..**

**మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్‌ను ఖచ్చితంగా అమలు చేయాలి..**

**వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పార్కింగ్ ప్రణాళిక రూపొందించాలి..**

**అంజనాపురంలో ముఖ్యమంత్రి పర్యటన సభా ప్రాంగణాన్ని, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్...**

ఖమ్మం జిల్లా / ఖమ్మం టౌన్షు/ జులై 18 / అక్షరం న్యూస్

గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.

వైరా నియోజకవర్గం కొణిజెర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లు సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శనివారం పరిశీలించి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ వ ా ట్ల ా డ ు త ా ల ి కార్యక్రమంలో ప్రోటోకాల్‌కు అనుగుణంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ప్రతి గ్యాలరీకి స్పష్టమైన గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని, వీఐపీ పాస్‌లను అవసరానికి మించి జారీ చేయరాదని స్పష్టం చేశారు. సభా వేదికను సుమారు 100 మంది బరువును తట్టుకునే విధంగా నిర్మించాలని, అయితే ప్రోటోకాల్ ప్రకారం డయాస్‌పై సీట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్ ను ముందుగానే సిద్ధం చేసి, ప్రతి శాఖ అదే ప్రకారం బాధ్యతలు నిర్వహించేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు శాఖ అత్యంత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. మీడియా, అధికారులు, వీఐపీలు, వీవీఐపీలకు వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని, సభా ప్రాంగణంలో అవసరమైన బారికేడింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వ వాహనాలు, వీఐపీ వాహనాలు, ఇతర వాహనాలకు వేర్వేరుగా పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

గోద్రెజ్ సంస్థ తరపున కార్యక్రమంలో ప్రసంగించే ప్రతినిధి వివరాలను ముందు గానే ఖరారు చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆడియో, వీడియో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వీడియోతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను కార్యక్రమంలో ప్రదర్శించే అంశాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రారంభోత్సవ సభకు హాజరయ్యేవారందరికీ స్పష్టంగా కనిపించేలా అవసరమైన ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభా ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణను జిల్లా పంచాయతీ అధికారి నిరంతరం పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి, మంత్రులకు అందించే ఆహార నాణ్యతను ఆహార తనిఖీ అధికారి స్వయంగా తనిఖీ చేసి ధృవీకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి అవసరమైన సురక్షిత త్రాగునీటినీ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యనిర్వాహక ఇంజనీర్ సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.

ప్రోటోకాల్‌కు అనుగుణంగా వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, అత్యవసర వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉండేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అంతటా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా తగినంత ఇంధనంతో స్టాండ్‌బై జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులతో అన్ని శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ తమకు అప్పగించిన బాధ్యతలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, పోలీసు అధికారులు, ఆర్ అండ్ బి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి, డీపీఓ రాంబాబు, ఉద్యానవన శాఖ అధికారి అనిత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


## గోదావరిఖని--2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 50 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం స్వాధీనం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని--2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్ బృందాలు శనివారం 8 ఇంక్లైన్ కాలనీలోని సంతోష్‌నగర్‌లో ఆకస్మిక దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో సుమారు 50 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ. 2.25 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనకు సంబంధించి మోతె కనుకయ్య (25), బేగంపేట గ్రామం, రామగిరి మండలానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న నిందితుడిని, స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యంతో పాటు తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం గోదావరిఖని--2 టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించారు.

## జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండి సరిగ్గా పనిచేయాలంటే..

- **ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి..**



ఫైబర్ శరీరానికి చాలా అవసరం. జీర్ణవ్యవస్థకు ఫైబర్ ఒక రాజు వంటిది అని చెప్పవచ్చు. కానీ అన్ని ఫైబర్‌లు ఒకేలా ఉండవు. ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరంతో పాటు అజీర్తి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కనుక కడుపుకు ఇబ్బంది లేకుండా, కడుపు ఉబ్బరం రాకుండా, శరీరానికి స్థిరమైన శక్తిని ఇచ్చే అధిక ఫైబర్ ఉన్న స్నాక్స్ తీసుకోవడం మంచిది అని వైద్యులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు చాలా మందిలో సాధారణంగా కనిపిస్తాయి. అలాంటి వారు ఈ స్నాక్స్ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అమెరికన్ డైటరీ గైడ్‌లైన్స్ ప్రకారం, రెండు సంవత్సరాల పైబడిన వ్యక్తులు రోజుకు తీసుకునే ప్రతి 1,000 కేలరీలకు సుమారు 14 గ్రాముల ఫైబర్ తీసుకోవాలి. 12 నెలల నుంచి 23 నెలల మధ్య ఉన్న పిల్లలకు రోజుకు 19 గ్రాముల ఫైబర్ ఇవ్వాలి. ఫైబర్ ఆరోగ్యానికి చాలా అవసరం అయినప్పటికీ, అధిక ఫైబర్ ఉన్న ప్రతి ఆహారం సులభంగా జీర్ణం అవ్వాలని లేదు. కనుక తరచూ కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడే వారు జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే విత్తనాలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలు, పండ్లు తీసుకోవడం మంచిది. ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గించి జీర్ణ వ్యవస్థకు మేలు చేసే కొన్ని ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### విత్తనాలు, గింజలు..

గుమ్మడికాయ గింజలు, సబ్జా గింజలు, పొడి చేసిన అవిసె గింజలు, చియా గింజలు వంటి వాటిలో ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. అలాగే కొన్ని రకాల గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ సులభంగా జీర్ణమవుతాయి. వాల్‌నట్స్, డ్రై రోస్టెడ్ పల్లీలు, మఖానా వంటివి సులభంగా జీర్ణమవ్వడంతో పాటు వీటిలో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే బటర్, నెయ్యి వంటివి వేయకుండా ఎయిర్ పాప్ చేసిన పాప్ కార్న్ వంటి స్నాక్స్ కూడా తీసుకోవచ్చు. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు సులభంగా జీర్ణమవుతాయి. అదే విధంగా స్ప్రౌటెడ్ బ్రెడ్, సవర్డో బ్రెడ్, స్టీల్-కట్ ఓట్స్ వంటి సంపూర్ణ ధాన్యాలతో చేసిన ఆహారాలు కూడా జీర్ణవ్యవస్థకు అనుకూలంగా ఉండడంతో పాటు శరీరానికి ఎక్కువసేపు శక్తిని అందిస్తాయి. టెంపెహ్, ఫర్మ్ లేదా ఎక్స్‌ట్రా-ఫర్మ్ టోఫు వంటి మొక్క ఆధారిత ప్రోటీన్ ఆహారాలు సంతృప్తికరమైనవి. ఇవి తక్కువ ఉబ్బరాన్ని కలిగిస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే డైట్‌తో కలిపి తింటే కడుపుకు తేలికగా ఉంటుంది.

### పండ్లు, కూరగాయలు..

ఇక పండ్లు, కూరగాయలు సులభంగా జీర్ణం అవ్వడంతో పాటు అధిక ఫైబర్ ను కలిగి ఉంటాయి. ఉడికించిన క్యారెట్, బ్లూబెరీస్, స్ట్రాబెరీస్, రాస్ప్బెరీస్, కివీ పండు, ఆరెంజ్, మాండరిన్, కొంచెం పచ్చగా ఉన్న అరటిపండు, బొప్పాయి వంటి ఆహారాలు సులభంగా జీర్ణమవ్వడంతో పాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. ఇటువంటి ఆహారాల్లో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు పొట్టకు కూడా తేలికగా ఉంటాయి. కడుపు ఉబ్బరంతో పాటు ఇతర జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడే వారు సులభంగా జీర్ణమవ్వడంతో పాటు ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను గట్ ఫ్రెండ్లీ స్నాక్స్ ను ఎంచుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

## ఏయే అనారోగ్య సమస్యలు ఉన్నవారు చియా విత్తనాలను తీసుకోకూడదు..

చిన్నగా ఉన్నప్పటికీ చియా గింజలు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ఆరోగ్యకరమైన డైట్‌లో భాగంగా వీటిని తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. చియా గింజల్లో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియతో పాటు జీర్ణవ్యవస్థ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. వీటిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి వాపును తగ్గించడంలో సహాయపడతాయి. చియా గింజలు నీటిని తమ బరువుకు 10-12 రెట్లు వరకు పీల్చుకుంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అలాగే ఎక్కువసేపు పొట్ట నిండిన భావన కలిగించి బరువు నియంత్రణకు కూడా సహాయపడతాయి.

### మింగడంలో ఇబ్బంది ఉంటే..

అయితే చియా గింజలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ ఇవి అందరికీ సరిపోవు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని జాగ్రత్తగా తీసుకోవాలి లేదా పూర్తిగా నివారించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఎటువంటి సమస్యలతో బాధపడే వారు చియా గింజలు తీసుకునే విషయంలో జాగ్రత్త వహించాలో ఇప్పుడు తెలుసుకుందాం. చియా గింజలు నీటిలో నానబెట్టినప్పుడు పరిమాణంలో పెరుగుతాయి. మింగడంలో ఇబ్బంది ఉన్నవారికి లేదా ఆహార నాళం సన్నగా ఉన్నవారికి ఇవి ప్రమాదకరంగా మారవచ్చు.

# అశ్వారావుపేట నియోజకవర్గంలో రూ.3.14 కోట్ల అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం





- **దమ్మపేట--అశ్వారావుపేట మండలాల్లో ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృత పర్యటన.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వారావుపేట / జూలై 18 / అక్షరం న్యూస్ :- అశ్వారావుపేట నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా రూ.3 కోట్ల 14 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నేడు ప్రారంభించడంతో పాటు మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు.

### గ్రామాల వారీగా అభివృద్ధి పనులు

దమ్మపేట మండలం నాచారం గ్రామంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంతో పర్యటన ప్రారంభం కానుంది. అనంతరం వడ్లగూడెం, మారప్పగూడెం, నారవారిగూడెం కాలనీ, అల్లిగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రజలకు అంకితం చేయనున్నారు. అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న ఇకోపార్క్ పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం ఊట్లపల్లి, మల్లాయగూడెం, అనంతారం, గాండ్లగూడెం, జెట్టివారిగూడెం, కొత్తూరు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. గుమ్మడివల్లి గ్రామంలో వీఓ భవనంతో పాటు సీసీ రోడ్లను ప్రారంభించనుండగా, రమణక్కపేటలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అసుపాక గ్రామంలో సీసీ రోడ్లతో పాటు బోర్‌వెల్‌ను ప్రారంభించి, మామిళ్లవారిగూడెం, పాకలగూడెం గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. చివరగా తోగ్గూడెం గ్రామంలో బోర్‌వెల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పర్యటనను ముగించనున్నారు.

### గ్రామీణాభివృద్ధికి మరింత ఊతం

అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న ఇకోపార్క్ పూర్తయితే పట్టణానికి పర్యాటక ఆకర్షణగా మారడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించనుంది. గుమ్మడివల్లిలో ప్రారంభించనున్న వీఓ భవనం మహిళా సంఘాల సమావేశాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడనుంది. అలాగే చేపడుతున్న సీసీ రోడ్లు, బోర్‌వెల్ పనులతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా, తాగునీటి సౌకర్యాలు మెరుగుపడి వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గే అవకాశముందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అన్ని మండలాల అధికారులు, ఆత్మ కమిటీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు










- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రైతులు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో
- పెట్టుకుని నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలను సాగు చేయాలి..
- నేలకొండపల్లి మండలంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి..

ఖమ్మం జిల్లా / నేలకొండపల్లి / జూలై 18 / అక్షరం న్యూస్ - ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల్లో ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి మండలంలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రూ. 177.20 లక్షల అంచనా వ్యయంతో కోనాయిగూడెం నుండి నాచేపల్లి వయా ఆరెగూడెం, గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం వరకు గల బి.టి రోడ్డులో వంతెన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సదాశివపురం లో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యలయం భవనం ను, అంతకుముందు కోరట్లగూడెం గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అలాగే వివిధ రకాల వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అనేక రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, మౌళిక వసతుల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరికొన్ని వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతి రహదారిని దశలవారీగా సిమెంట్ రోడ్డుగా మార్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులైన పేదలకు ఇప్పటికే వైద్య సహాయం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన ఖర్చుతో సమానంగా రెండున్నర సంవత్సరాల్లోనే వైద్య సహాయాన్ని ప్రజలకు అందించడం ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రైతులు, మహిళలు, నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. పేద కుటుంబాలు కూడా పెద్దవారు తినే నాణ్యమైన సన్నబియ్యాన్ని పొందేలా రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. గతంలో రేషన్ కార్డులు పొందలేకపోయిన అర్హులైన కుటుంబాలకు ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. రైతులకు ప్రతి ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు విడతల వారీగా ఎలాంటి మధ్యవర్తులు, అవినీతి లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. మొదటి విడత అనంతరం రెండో, మూడో, నాలుగో విడతల నిధులు కూడా దశలవారీగా విడుదల చేసి ప్రతి అర్హత పేద కుటుంబానికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలున్నందున నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటల సాగుపై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల భూమికి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కేవలం బోరు నీటిపై ఆధారపడి మొత్తం విస్తీర్ణంలో సాగు చేపట్టడం ప్రమాదకరమని, తొందరపడి నిర్ణయాలు తీసుకుంటే మధ్యలో నీటి కొరత ఏర్పడి పంటలు నష్టపోయే అవకాశం ఉందని సూచించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత పెరిగితే సాగునీటి సరఫరాకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, రైతులు ధైర్యంగా ఉండాలని మంత్రి భరోసా ఇచ్చారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను నివారించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## భారత తుది జట్టులో మార్పులు

### తుది జట్టులోకి కేఎల్ రాహుల్




మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఆదివారం మూడో వన్డే జరగనుంది. తొలి వన్డేలో భారత్ గెలిస్తే.. రెండో వన్డేలో ఇంగ్లండ్ నెగ్గింది. దాంతో సిరీస్ విజేత మూడో వన్డేలో తేలనుంది. క్రికెట్ మక్కాగా పిలిచే లార్డ్స్‌లో ఈ పోరు జరగనుంది. , ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు భారత తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రెండో వన్డేకు దూరమైన కేఎల్ రాహుల్ మూడో వన్డే కోసం తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అనారోగ్యం కారణంగా అతడు రెండో వన్డేకు దూరమయ్యాడు. అతడు ఫిట్‌గా ఉంటే మాత్రం మూడో వన్డే ఆడటం పక్కా. అదే జరిగితే ఇషాన్ కిషన్ పక్కకు తప్పుకోవాల్సిందే. ఇక మరో మార్పు కూడా జరగనుంది. రెండో వన్డే మ్యాచ్ ఆడుతున్న సమయంలో వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయానికి గురయ్యాడు. గాయం తీవ్రత దృష్ట్యా అతను మూడో వన్డేలో ఆడే అవకాశాలు లేవు. అతడి స్థానంలో హర్ష్ దూబె తుది జట్టులో ఆడతాడని బీసీసీఐ అధికారికంగా తెలిపింది. రెండో వన్డేలో వాషింగ్టన్ సుందర్ కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ విషయాన్ని గిల్ పరోక్షంగా ప్రస్తావించాడు. ఇక ప్రిన్స్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే మాత్రం ప్రసిధ్ కృష్ణ తప్పుకోవాల్సి ఉంటుంది. అయితే అది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. ఇక మరోవైపు రోహిత్ శర్మపై కూడా చాలా వార్తలే నడుస్తున్నాయి. చివరి వన్డే అంటూ కొందరు.. అబ్బే అదేం లేదంటూ బీసీసీఐ ఖండించడం చకచకా జరిగిపోయాయి. ఇప్పటికే రోహిత్ శర్మ పేరెంట్స్ లండన్ చేరుకున్నారని సమాచారం. ఏదో జరుగుతుందని లేకపోతే పేరెంట్స్ ఎందుకు వెళ్తారంటూ సరికొత్త ప్రచారం మొదలైంది.

టీమిండియా తుది జట్టు (అంచనా): శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, శివమ్ దూబె, హర్ష్ దూబె, అక్షర్ పటేల్, బుమ్రా, గుర్నూర్ బ్రార్, ప్రసిధ్ కృష్ణ/ప్రిన్స్ యాదవ్

## జపాన్ ఓపెన్‌లో చరిత్ర సృష్టించిన పీవీ సింధు




భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో చరిత్ర సృష్టించింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ చరిత్రలో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా షట్లర్‌గా సింధు అరుదైన ఘనత సాధించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చైనాకు చెందిన మాజీ ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫీయ్‌ను ఓడించి సింధు ఫైనల్‌లో అడుగుపెట్టింది. రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ టూర్ ఫైనల్‌కు చేరడం కూడా సింధుకు ఇదే తొలిసారి కావడం విశేషం. సెమీఫైనల్లో సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. తొలి గేమ్‌లో చెన్ యుఫీయ్ నుంచి గట్టి పోటీ ఎదురైనా కీలక సమయంలో అద్భుత ఆటతో 21-19 తేడాతో గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో కూడా ఆధిపత్యం కొనసాగించిన సింధు 15-10 ఆధిక్యంలో ఉండగా యుఫీయ్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో ఇబ్బంది పడింది. చివరకు ఆమె రిటైర్డ్ హర్ట్‌గా మ్యాచ్ నుంచి తప్పుకోవడంతో సింధు విజేతగా నిలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఈ విజయంతో సింధు మరో ముఖ్యమైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. చెన్ యుఫీయ్‌పై ఆమె చివరిసారి 2019లో విజయం సాధించింది. ఆ తర్వాత వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు జపాన్ ఓపెన్ సెమీస్‌లో గెలిచి ఆ పరాజయాల పరంపరకు తెరదించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత యుఫీయ్‌పై మరోసారి విజయం నమోదు చేయడం సింధుకు ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభంలో యుఫీయ్ కొంత ఆధిక్యం సాధించినా సింధు వెంటనే పుంజుకుంది. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 10-5తో ముందంజ వేసింది. అయితే చైనా స్టార్ కూడా పోరాటాన్ని కొనసాగిస్తూ స్కోరును సమం చేసే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య 51 షాట్లతో సాగిన సుదీర్ఘ ర్యాలీ ప్రేక్షకులను అలరించింది. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో స్కోరు 19-19 వద్ద సమమైంది. అలాంటి ఒత్తిడి పరిస్థితుల్లో సింధు తన అనుభవాన్ని ప్రదర్శించి వరుస రెండు పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా కనిపించింది. నెట్ దగ్గర చురుకైన ఆటతో పాటు క్రాస్ డ్రాప్ షాట్లతో యుఫీయ్‌ను ఇబ్బంది పెట్టింది. విరామ సమయానికి 11-7తో ఆధిక్యంలో నిలిచిన సింధు, ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగించింది. స్కోరు 15-10 వద్ద ఉండగా యుఫీయ్ గాయం తీవ్రత పెరగడంతో మ్యాచ్‌ను కొనసాగించలేక వెనుదిరిగింది. ఈ విజయంతో పీవీ సింధు రెండేళ్ల నిరీక్షణకు ముగింపు పలికింది. ఆమె చివరిసారి 2024లో సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టోర్నీలో ఫైనల్ ఆడి టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత పలు టోర్నీల్లో మంచి ప్రదర్శనలు చేసినప్పటికీ ఫైనల్‌కు చేరలేకపోయింది. ప్రస్తుతం జపాన్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరడం ద్వారా మళ్లీ తన పాత ఫామ్‌ను అందుకుంటున్న సంకేతాలు ఇచ్చింది.

# సింగరేణి బొగ్గు నాణ్యతపై రాజీ లేదు




- ఉత్పత్తి నుంచి డిస్పాచ్ వరకు ప్రత్యేక పర్యవేక్షణ
- ఏరియాల వారీగా స్పెషల్ అధికారుల నియామకం
- సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జులై 18, పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తిని పెంచడంతో పాటు, ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగా నాణ్యమైన బొగ్గును నిరంతరాయంగా సరఫరా చేయడానికి సింగరేణి సంస్థ ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. ఈ మేరకు ఏరియాల వారీగా ప్రత్యేక అధికారులను (స్పెషల్ ఆఫీసర్లు) నియమిస్తూ సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాలు జారీ చేశారు.

రానున్న మూడు నెలల పాటు ఈ ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, గ్రేడ్ పరిరక్షణ, డిస్పాచ్, ఉత్పాదకత, పనితీరు మెరుగుదల, ఏరియాలు--కార్పొరేట్ విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం, అలాగే కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల అమలును నిశితంగా పర్యవేక్షించనున్నారు.
డైరెక్టర్ (ఆపరేషన్స్)కు సత్తుపల్లి, ఇల్లందు ఏరియాలు,
డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)కు మణుగూరు, భూపాలపల్లి ఏరియాలు,
డైరెక్టర్ (ఫైనాన్స్)కు బెల్లంపల్లి, మందమర్రి ఏరియాలు,
డైరెక్టర్ (ఈ అండ్ ఎం)కు ఆర్జీ-1, ఆర్జీ-3 ఏరియాలు,
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్)కు ఆర్జీ-2, నైనీ ఏరియాలు,
జనరల్ మేనేజర్ (మార్కెటింగ్)కు శ్రీరాంపూర్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలను ప్రత్యేక అధికారులుగా కేటాయించారు. శనివారం సాయంత్రం సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు నాణ్యత, గ్రేడ్ పరిరక్షణ, డిస్పాచ్ అంశాలపై సీఎండీ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అలాగే సింగరేణి ఈ సందర్భంగా డా. బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ, సింగరేణి బొగ్గు నాణ్యతే సంస్థకు గుర్తింపని, దానిపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగా వినియోగదారులకు బొగ్గు సరఫరా జరిగేలా అన్ని ఏరియాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

కొన్ని ఏరియాల్లో అన్‌గ్రేడెడ్ బొగ్గు, షేల్ కలవడం వల్ల నాణ్యత పడిపోతుందని అధికారులు పేర్కొనగా.. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎండీ సూచించారు. వార్షిక కోల్ గ్రేడేషన్ ప్రణాళిక ప్రకారం సీమ్‌ల వారీగా బొగ్గు తవ్వకాలు తప్పనిసరిగా చేపట్టాలని, ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగానే ఉత్పత్తి జరగాలని ఆదేశించారు.

ఆఫ్‌లోడింగ్ ప్రాంతాల్లో బ్లాస్టింగ్‌కు ముందు బొగ్గు బెంచీలను పూర్తిగా శుభ్రం చేయాలని, బొగ్గు బెంచీలు, ఓవర్‌బర్డెన్ బెంచీల మధ్య తగినంత దూరం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాయి, షేల్ పొరలను బొగ్గుతో కలపకుండా ప్రత్యేకంగా తవ్వి ఓవర్‌బర్డెన్‌లోనే డంప్ చేయాలని, బొగ్గు గ్యాలరీల శుభ్రత, ఫైరీ కోల్ నిర్వహణకు రూపొందించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ)ను అన్ని ఏరియాల్లో కచ్చితంగా అమలు చేయాలన్నారు. అన్ని ఓపెన్‌కాస్ట్ గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో తగిన సంఖ్యలో క్రషర్లు ఏర్పాటు చేసి, అవి ఎప్పటికప్పుడు సక్రమంగా పనిచేసేలా నిర్వహించాలని సూచించారు. ప్రతి కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో రోజువారీ, గ్రేడ్‌వారీ బొగ్గు డిస్పాచ్ ప్రణాళికను ముందుగానే రూపొందించి, దానిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉత్పత్తి నుంచి డిస్పాచ్ వరకు ప్రతి దశలో నాణ్యత నియంత్రణకు అధికారులు వ్యక్తిగత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. సింగరేణి బొగ్గు నాణ్యతపై వినియోగదారులకు ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం ప్రతి అధికారి బాధ్యత అని, ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగా నాణ్యమైన బొగ్గు సరఫరా చేయడం ద్వారా సంస్థ ప్రతిష్టను మరింత పెంచాలన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ(ఆపరేషన్స్), శ్రీ కె.వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎం.తిరుమలరావు ( ఈ అండ్ ఎం), ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్

### అర్జెంటీనాతో స్పెయిన్ ఢీ... అర్ధరాత్రి 12.30 నుంచి యునైట్ 8 స్పోర్ట్స్, జీ5లో లైవ్







48 జట్లతో మొదలై.. 38 రోజులుగా యావత్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన 103 హోరాహోరీ పోరాటాల తర్వాత సాకర్ ప్రపంచకప్ కథ క్లైమాక్స్‌కు చేరింది. క్రీడా జగత్తులోనే అత్యుత్తమైన ఫుట్‌బాల్ సింహాసనాన్ని అధిరోహించే అత్యున్నత దేశం ఏదో తేల్చే మహా సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. ఒకవైపు మైదానంలో నిప్పులు చెరిగే అర్జెంటీనా ఆవేశం.. మరోవైపు ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసే స్పెయిన్ వ్యూహాత్మక ఆటకు మధ్య న్యూజెర్సీ గడ్డపై అభిమానులకు అల్టిమేట్ కిక్ ఇచ్చే 'ఫైనల్ వార్' జరగనుంది. 39 ఏండ్ల వయసులో మరోసారి విశ్వవిజేతగా నిలవాలని కసిగా ఉన్న లియోనెల్ మెస్సీ ఆఖరి ప్రయత్నం.. బాల్యంలో అతడి చేతుల్లోనే ఒదిగిపోయి నేడు అదే దిగ్గజానికే సవాల్ విసురుతున్న స్పెయిన్ నయా సంచలనం లామిన్ యమాల్ ప్రతిఘటన.. ఈ ఫైనల్ పోరులో ప్రధాన ఆకర్షణగా మారాయి. మైదానం వెలుపల గురుశిష్యులైన ఇరు జట్ల కోచ్‌ల వ్యూహ ప్రతివ్యూహాల నడుమ జరగబోయే ఈ సాకర్ కురుక్షేత్రంలో గెలిచి.. ప్రపంచ కిరీటాన్ని కైవసం చేసుకునే అజేయ శక్తి ఏదో మరికొద్ది గంటల్లో తేలనుంది!

న్యూయార్క్: సాకర్ ప్రపంచంలోనే అత్యున్నత సమరానికి వేళయింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియం వేదికగా జరగబోయే ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా, యూరోపియన్ కింగ్ స్పెయిన్‌తో తలపడనుంది. మెస్సీ మ్యాజిక్‌తో వరుసగా రెండోసారి ట్రోఫీని ముద్దాడాలని అర్జెంటీనా పట్టుదలగా ఉంటే, 2010 తర్వాత తొలిసారి ఫైనల్ చేరిన స్పెయిన్ ఎలాగైనా విశ్వవిజేతగా నిలవాలని ఆశిస్తోంది.

**మెస్సీ జోరు.. అర్జెంటీనా అద్భుతాలు**

డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన అర్జెంటీనా జట్టులో 2022 టైటిల్ గెలిచిన 17 మంది ఆటగాళ్లు ఉన్నారు. అయితే ఈ టోర్నీలో అర్జెంటీనా ప్రయాణం అంత సులువుగా సాగలేదు. గ్రూప్ దశను అలవోకగా దాటినప్పటికీ నాకౌట్‌లో ప్రతీ మ్యాచ్‌లో కఠిన సవాల్‌ను ఎదుర్కొంది. అరంగేట్రం జట్టు కాబో వెర్డెపై ఎక్స్‌ట్రా టైమ్‌లో నెగ్గిన మెస్సీసేన ఈజిప్ట్, స్విట్జర్లాండ్, ఇంగ్లండ్‌పై కష్టపడి గెలిచి ఫైనల్ చేరింది. అయితే తీవ్ర ఒత్తిడిలో, ఓటమి అంచున నిలిచిన సమయాల్లో ఏమాత్రం వెనక్కుతగ్గకపోవడం..
అఖరి క్షణాల్లో వరుస గోల్స్ చేయడం అర్జెంటీనా అతిపెద్ద బలంగా మారింది. 39 ఏండ్ల వయసులోనూ మెస్సీ తన అద్భుతమైన గోల్స్, అసిస్ట్‌లతో జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. టోర్నీలో ఇప్పటికే హ్యాట్రిక్ సహా 8 గోల్స్ కొట్టి కప్పుతో పాటు గోల్డెన్ బూట్ రేసులోనూ ముందున్నాడు. తన చివరి ప్రపంచకప్ మ్యాచ్‌ను ఒక అద్భుత విజయంతో ముగించాలని అతను పట్టుదలతో ఉన్నాడు.

**అజేయ శక్తి స్పెయిన్**

స్పెయిన్ ప్రస్తుతం ఓటమెరుగని పవర్‌హౌస్‌లా దూసుకెళ్తోంది. వరుసగా 37 మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన స్పెయిన్.. ఈ మ్యాచ్‌లో గెలిస్తే 2010 తర్వాత రెండో ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడమే కాకుండా, గతంలో 38 మ్యాచ్‌లతో ఇటలీ (2018-2021) నెలకొల్పిన అంతర్జాతీయ అజేయ రికార్డును బద్దలు కొడుతుంది. గ్రూప్ దశలో కాబో వెర్డెతో తొలి పోరును డ్రా చేసుకున్న తర్వాత రోడ్రి కెప్టెన్సీలోని స్పెయిన్ అసాధారణ ఆటతీరును చూపెడుతూ వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఏకపక్ష విజయాలు అందుకుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609